# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 01 అక్టోబర్ 2022


## కురబలకోట మెయిన్ రోడ్డుకు మహర్ధశ

### రూ.కోటితో సిసిరోడ్లకు భూమిపూజ



**కురబలకోట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కురబలకోట మెయిన్‌రోడ్డు అభివృద్ధికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. జంగావారిపల్లె క్రాస్ నుంచి కురబలకోట హైస్కూల్ వరకు సిసిరోడ్డు నిర్మాణానికి ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వా నితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ రోడ్లు అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసినట్లు ఎంపిపి దస్తగిరి సాబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ ఎహసానుల్లా, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, ఎంపిటిసి వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు డాక్టర్ శ్రీనివాస, ముస్తక్, రహీంసాబ్, బండి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సొంత జిల్లాలో మైనింగ్ మాఫియా

### - టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి



**కడప వైద్య విభాగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**

సీఎం సొంత జిల్లాను మాఫియాకు కేంద్రంగా మార్చేసిందని వైసీపీ ప్రభుత్వం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. శుక్రవారం నగరంలోని గాయత్రి టవర్‌లో ఆయన టీడీపీ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేపట్టినప్పటి నుంచి మైనింగ్, మట్టి, ఇసుక మాఫియాకు పాల్పడి కోట్లు దోచుకుంటున్నారన్నారు. నగర శివార్లలోని చలమారెడ్డిపల్లెలో జరిగిన మైనింగ్ మాపియాపై టీడీపీ బృందం ఫిర్యాదు చేయడంతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నారు. సమగ్రంగా సర్వే చేస్తే రూ.10కోట్ల మేర ఆదాయానికి గండికొట్టినట్లు బట్టబయలవుతుందని చెప్పారు. ఇసుకను దొంగతనంగా తరలించి కోట్లు కొల్లగొడుతున్నారని ఇళ్లు కట్టుకునే పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మైనింగ్ మాఫియాపై కేంద్ర విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.



బద్వేలులో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.



ప్రొద్దుటూరులో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పార్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.

## ఆగని ఇసుక దోపిడి...!

- ఎస్‌పి ఆదేశాలు బేఖాతరు
- అధికార పార్టీ నాయకుల సహకారం
- చర్యలు తీసుకోని అధికారులు



గాలివీడు కుషావతి నదిలో పగలే ఇసుకను తరలిస్తున్న దృశ్యం

**అన్నమయ్యజిల్లా సెప్టెంబర్ 30 ,ప్రభాతవార్త**

స్వయానా జిల్లా ఎస్‌పి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినా సంభందిత అధికారుల్లో చలనం రాలేదు. ఎస్‌పి ఆదేశాలు జారీ చేసి పది రోజులు పైబడినా యధేశ్చగా జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కొన సాగుతూనే ఉంది. జిల్లాలోని మండలాలతో పాటు గ్రామాలలో సైతం అధికార పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు ఏమాత్రం అమలు కావడం లేదు. ఇసుక అక్రమ రవాణాపై జిల్లా కలెక్టర్ సమగ్ర నివేదిక కోరారు. అయినా అధికారుల్లో ఏమాత్రం చలనం కనబడుటం లేదు. ఎక్క డైనా అధికారులు అరాకొరా ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకొన్నా అధికార పార్టీ నాయకుల నుండి ఒత్తిళ్ళు వస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి నాయకులు కూడా అధికా రులపై పెత్తనం కొనసాగిస్తున్నారు. కొంతమంది అధికారులు నెల మామూళ్లు పెట్టు కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

వివరాలలోకెళ్తే.... అన్నమయ్య జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరుగా కొనసాగుతాంది. తంబళ్ళపల్లి, పెద్దతిమ్మసముద్రం, గాలివీడు, పెద్దమండ్యం, బికొత్తకోట, వీరబల్లి, సుండుపల్లి మండలాలో ఇసుక దందా కొనసాగుతోంది. నదులు, వాగులు, వంకలను సైతం వదలడంలేదు. ముఖ్యంగా తంబళ్ళపల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు అక్రమార్కులకు సహకరిస్తుండటంతో ఇసుక అక్రమ రవాణా యధేశ్చగా కొనసాగుతాంది. సంభధిత అధికారులు మామూళ్ళు తీసుకొని ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తంబళ్ళపల్లికు చెందిన ఓ ఉన్నతాధికారి తాము ఇసుక అక్రమ రావణాను అడ్డుకొన్నా అధికార పార్టీ నాయకులు ఫోన్లు చేసి వాహనాలను విడుదల చేసుకొంటున్నారని తెలిపారు. పిటిఎమ్ మండలంలోని అంకిరెడ్డిపల్లి పమీపంలోని ఓవాగులో ఎటు చూసినా ఇసుక నిల్వలు ఉన్నాయి. ఇలా ఇసుక నిల్వలు చేసి సామాన్యులకు ట్రాక్టర్ 3నుండి 4 వేల వరకు విక్రయిస్తున్నారు. అంతే కాకుండా జగనన్న కాల నీళ్ల, నాడు నేడు పనుల పేరుతో అనుమతులు పొందిన పత్రాల ఆధారంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. తంబళ్ళపల్లి నియోజకవర్గంలో ఇసుక అక్రమంగా తరలిపోతున్నా తంబళ్ళపల్లి మండలంలో జగనన్న కాలనీలలో ఇళ్ళు నిర్మించుకొంటున్న పేదలకు ఇసుక దొరకడంలేదు. వీరబల్లి మండలంలో కూడా ఇసుక అక్రమ రవాణా జరుగుతూంది. గత వారంలో తహశీల్దార్ తులశమ్మ రెండు ట్రాక్టర్లను పట్టుకోని రూ.10 వేలు జరిమానా విధించారు. మొదటిసారి కాబట్టి జరిమానాతో వదిలేస్తున్నమని, ఇకపై ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జగన్న కాలనీలకు ఇసుక తరలించడానికి ఇంజనీరింగ్ అసిస్టెంటు, విఆర్ఓ, విఆర్ ఏల సంతకాలతో అనుమతిని తీసుకోవాలని, విఆర్‌ఏ పర్యవేక్షణలోనే ఇసుకను తరలించాలని తెలిపారు. నాడు నేడు పనులకు సంబంధించి యంఇఓ వద్ద అను మతులు తప్పని సరి ఆమె తెలిపారు. అలాగే పెద్దమండ్యం మండలం దిగువపల్లి పమీపంలోని పెద్దేరు నది నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతూంది. అయితే ఈ అక్రమ రవాణాపై ఒక్క కేసుకూడా పోలీస్‌స్టేషన్లో నమోదు కాకపోవడం గమ నార్హం. ఇక గాలీవీడు ప్రాంతంలో నదులు, వాగులు వంకలను కూడా వదలడం లేదు. కుషావతి నది దయ్యాల మడుగు వద్ద ఇసుక తరలించే ప్రాంతాన్ని చూస్తే అధికారులకు ఏస్థాయిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతూందో అర్థం అవుతుంది. గరుగుపల్లికు చెందిన ఓ ప్రజాప్రతినిది, వెలిగల్లుకు చెందిన అధికారపార్టీ నాయకుడు. ఇసుక అక్రమరవాణా చేయడమే ధ్యేయంగా పెట్టుకొన్నారు. ఇంతగా జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా సంభదిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఇసుక అక్రమ రవాణపై నాయకుల ఒత్తిళ్ళను జిల్లా అధికారులు ఎలా అధిగమిస్తారో వేచి చూడాలి.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చేయరాదు

### మున్సిపల్ స్థలాల పరిరక్షణకు ప్రాధాన్యత

### రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి, సెప్టెంబర్ 30 ,ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల అలసత్వాన్ని ఎట్టిపరిస్థితులోనూ క్షమించబోమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ సభాభవనంలో మున్సిపల్ కార్యవర్గం సాధారణ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ ఫయాజ్ బాష అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ ఆస్థుల అన్యాక్రాంతంపై సమావేశంలో చర్చజరిగింది. మున్సిపా లిటీ స్థలాలు ఆక్రమణల తొలగింపులో అధికారులు స్పందిస్తున్న తీరుబాగా లేదంటూ కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, హరూన్ బాష, విజయమ్మ,నాయకులు సలీమ్, ఫయాజ్ అహమ్మద్ తదితరులు మండిపడ్డారు. పట్టణంలోని పాతబస్టాండు స్థలం పరిరక్షణ అంశం పైన అధికారులు తగినంత శ్రద్ధ చూపడం లేదంటూ ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణంలో మున్సిపల్ స్థలాల అంశంపై కమిషనర్‌తో పాటు అధికారులందరికి సరైన అవగాహన లేదంటూ ఆగ్రహించారు. పట్టణంలోని సర్వే నంబరు 679/2 లోని స్థలంను చక్రవర్తి అనే వ్యక్తి తన పేరుమీద అక్రమంగా రిజిస్టర్ చేయించుకున్నారంటూ కౌన్సిలర్ విజయమ్మ ఆరోపించారు. ఆవిషయంపై అధికారులు విని మరో సర్వేసెంబరు వేసి డిస్టర్ చేసారని చెబుతున్నప్పటికీ సదరు స్థలం వివాదంలో కమిషనర్ రాంబాబు పటించుకోవడం లేదంటూ ఆగ్రహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి స్పందిస్తూ మున్సిపల్ స్థలాలను వెంటనే గుర్తించి వాటి పరిరక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. స్థలాల గుర్తింపు విషయంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలంటూ సూచించారు. ఒక్క సెంటు మున్సిపల్, రెవెన్యూ స్థలం అన్యాక్రాంతమైన సహించబోమంటూ ఆయన అధికారులను హెచ్చరించారు. పట్టణంలో నిర్వహిస్తున్న గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించి చేపట్టాలని నిర్ణయించిన అభివృద్ధి పనులను వారం రోజులలోపు చేపట్టాలంటూ ఆయన మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, ఎఈ వెంకట క్రిష్ణారెడ్డి లను ఆదేశించారు. అత్యవసరమైన పనులు కాబట్టి నామినేషన్ పద్ధతిపై వెనువెంటనే చేపట్టాలంటూ సూచించారు. పట్టణం నడిబొడ్డున ఉన్న రైతుబజారు నిరుపయోగంపై సభ్యులు చర్చించారు. ఇందుకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి స్పందిస్తూ కోట్లు వెచ్చించి నిర్మించిన రైతుబజారును వెంటనే వినియోగంలోకి తెచ్చేలా చర్యలుతీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, సభ్యులు గౌస్ ఖాన్, అల్తాఫ్, రౌనక్ హుస్సేన్, ఎస్‌పి ఎస్ జబీఉల్లా, చంద్రశేఖర్, కొలిమి హరూన్, పద్మావతి, ఆసిస్‌అలీ ఖాన్ , నరసింహారెడ్డి, సుగవాసి ఈశ్వర్, జయన్న నాయక్. కో-ఆప్షన్ సభ్యులు అయ్యావారురెడ్డి, ఆసిఫ్ అలీఖాన్, వైఎస్ ఆర్సిపి నేతలు జానం రవీంద్ర, షబ్బీర్ ,ఫయాజ్ అహమ్మద్, కాంట్రాక్టర్ రియాజ్, పల్లా రమేష్. బుజ్జిబాబు, ఆనంద రెడ్డి, నిస్సార్, సుగవాసి శ్యామ్ కుమార్, అన్నయ్య, సలీం, గవాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల మన్ననలను పొందేలా సేవలందించాలి

### - ఆర్టీసి నూతన బస్ సర్వీసులును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి అర్బన్, సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**

ప్రయాణికుల మన్ననలును పొందేలా ఆర్టీసి అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్య శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం రాయచోటి బస్టాండ్‌లో శుక్రవారం 5 నూతన బస్ సర్వీసులను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి ప్రయాణికులకు బస్సులలోనూ, బస్టాండ్‌లలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

**బస్టాండ్ విస్తరణ నిర్మాణ పనుల పరిశీలన :**

రూ.2.50 కోట్ల నిధులతో చేపట్టిన బస్టాండ్ విస్తరణ అభివృద్ధి పనులను శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతగా, గడువులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, డీజ్పటిసి మాసన వెంకటరమణ, వైఎస్సార్ సిపి నాయకులు హాబీబుల్లా ఖాన్, జిన్నా షరీఫ్, ఆర్టీసి ఆర్ఎం జగదీష్, డిఎం ధనుంజయ్, కౌన్సిలర్లు కొలిమి చాన్‌బాషా, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జయన్న నాయక్, తబ్రెక్, రియాజ్, సుగవాసి శ్యామ్, కాంట్రాక్టర్ కనపర్తి పెంచల్‌రెడ్డి, అలీఖాన్, సతీష్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలి

### సమావేశంలో విన్నవించిన కౌన్సిలర్లు : సత్వరం పరిష్కరిస్తామని స్పష్టం చేసిన ఛైర్మెన్



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ సమావేశానికి హాజరైన వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు.

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

వార్డుల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో మున్సిపల్ సమావేశం ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలు ఉన్నమాట వాస్తవమేనని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం వార్డు కౌన్సిలర్లతో మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయలేదని, వీటితో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో పందులు, కుక్కల బెడద అధికంగా ఉందని, గతంలో కూడా విన్నవించడం జరిగిందని, తక్షణమే వాటిని పట్టణానికి దూరంగా తరలించాలని తెలియజేశారు. సీసీ రోడ్లు దాదాపుగా సగ భాగం పూర్తయ్యాయని, సిమెంట్ రావడానికి జాప్యం జరుగుతున్న నేపథ్యంలో అక్కడక్కడా నిర్మాణాలకు అంతరాయం ఏర్పడిందని, త్వరలో ఆ రోడ్లను కూడా పూర్తి చేస్తామని ఛైర్మెన్ కౌన్సిలర్లకు వివరించారు. పందులు, కుక్కలపై కూడా ప్రత్యేక దృష్టి పెడుతామని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవనం 90 శాతం పూర్తయిందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు చౌడమ్మ వీధిలో అమ్మవారిశాల వీధి నుండి దూదేకుల వీధికి వెళ్ళే రహదారిలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు స్థలంలో కొందరు ఖాళీ స్థలంలో అరుగులు నిర్మించి ఉన్నారని, అక్కడ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అరుగులను తొలగించి సీసీ రోడ్డు నిర్మించాలని కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ హుస్సేన్ మున్సిపల్ సమావేశంలో సమస్యను ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్ళారు.

**డ్రైనేజీ కాలువ సమస్యలు పరిష్కరించాలి:**

13వ వార్డు సుమిత్రా నగర్‌లో చినుకు పడితే చిత్తడే అన్నట్లుగా ఎక్కడి నీళ్లు అక్కడే స్తంభించి రాత్రి సమయంలో దోమలు వ్యాప్తితో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, నూతన డ్రైనేజీ కాలువలు నిర్మించి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలందించాలని వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హుస్సేన్ సమావేశం దృష్టికి తీసుకెళ్ళారు.

**17వ వార్డులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగెలు తొలగించాలి:**

మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు శ్రీకృష్ణదేవరాయ నగర్‌లో అనేక సంవత్సరాల నుండి విద్యుత్ తీగెలు ఇళ్ళ పై ఉన్నాయని, గతంలో విద్యుత్ తీగెల వలన ఇద్దరు మృతిచెందారని, మరో ఇద్దరు అంగవైకల్యానికి గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయని, ఇప్పటికైనా ఇళ్ళపైన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగెలను తొలగించాలంటూ మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు.

## శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా నల్లగంగమ్మ తల్లి



**సంబేపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సంబేపల్లె శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో ఐదో రోజు శ్రీ లలితా త్రిపుర సుందర దేవిగా శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ మునగా మురళీ స్వామి, కార్య నిర్వాహణ అధికారి జి. కొండారెడ్డి కమిటీ సభ్యుల పర్యవేక్షణల వైభవోపేతంగా జరుగుచున్నాయి. శుక్రవారం పెద్దఎత్తున భక్తులు ఆలయంనందు విశేషంగా హెూమాలును నిర్వహించారు. ఉభయదారులుగా మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, మండల టి డి పి అధ్యక్షుడు రెడ్డెయ్య యాదవ్,జిల్లా కార్యదర్శి కూనాసి సుబ్బరాజు యాదవ్,సుదర్శన్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి మల్లు నరసారెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఎంపిటిసి భద్రయ్య, నూరేకరాల రంగారెడ్డి, శరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు మెరుగ్గా అందించేందుకు మొబైల్స్ అందజేత : ఉపముఖ్యమంత్రి అందజేత



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగిందని అన్నారు.

**కడప, సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**

అంగన్ వాడి కార్యకర్తలకు ప్రభుత్వ సేవలను మెరుగ్గా అందించేందుకు శామ్సంగ్ స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందించడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగిందని అన్నారు.

## జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**చిన్నమండెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

నూతన శకానికి సీఎం జగన్ నాంది పలికారని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం చిన్నమండెం మండలం కేసా పురం గ్రానంలోని రెడ్డివారిపల్లె, హరిజనవాడ, ముండ్ల వారికోట, గొల్లపల్లె లలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి తో కలిసి శ్రీకాంత్ రెడ్డి ఇల్లు ఇల్లు తిరిగి పథకాల అమలును వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయన్నారు. జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలన ఆదర్శంగా, పారదర్శకంగా సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ ఫలాలు అందుతు న్నాయన్నారు. పింఛన్ల నుంచి పీజుల దాకా..ఇళ్ల పట్టాల నుంచి అమ్మఒడి వరకు మూడేళ్ళలో 98 శాతానికి పైగా హామీలు నెరవేరడంపై అన్ని వర్గాలు ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సమస్యల పరిష్కారానికి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. రెడ్డివారిపల్లె లో డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. సచివాలయం కాంప్లెక్స్ దగ్గర త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు.పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని శ్రీకాంత్ రెడ్డి అధికారులు ను ఆదేశించారు. రెడ్డివారిపల్లెలో త్రాగునీటి బోరును శ్రీకాంత్ రెడ్డి, దేవనాధ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు ప్రారంభించారు. మండల ఉపధ్యక్షుడు ఎజాస్ అలీ ఖాన్, ఎంపీటీసీ రెడ్డెప్ప,రమేష్,వెంకటప్ప నాయుడు, సర్పంచులు జగన్నాథ్ రెడ్డి,సుధాకర్,లోకేశ్వర్ రెడ్డి,నజీర్ అహమధు, దామోదర్,వైసీపీ నాయకులు నిరంజన్ రెడ్డి,సీతా పతి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,కాజా ఖాన్, సుబ్బయ్య,జగదీశ్వర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సుబ్బిరెడ్డి,బురన్ ఖాన్,జేసీపీ శేఖర్,గురివి రెడ్డి, శేషా రెడ్డి,సుదర్శన్ బాబు, సాధిక్,జహీర్, సజాదు, నరసరి రమణ, బాబు,,రామయ్య,శివ రెడ్డి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధిపై ఎంవిఆర్ కన్న కలలను సాకారం చేస్తాం

### ఎంవిఆర్ విగ్రహావిష్కరణలో ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

డాక్టర్ ఎంవీ రమణారెడ్డి రాయలసీమ అభివృద్ధిపై పోరాటం చేసి కన్న కలలను సాకారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన మొదటి వర్ధంతి సందర్భంగా రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఏర్పాటు చేసిన డాక్టర్ రమణారెడ్డి కాంస్య విగ్రహన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సజ్జల మాట్లాడుతూ డాక్టర్ ఎంవిఆర్ విభిన్న వ్యక్తిత్వం కల మనిషి అన్నారు. జీవితంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి భావితరాలకు దిక్సూచిగా నిలిచిన వ్యక్తి అన్నారు. ఆయన చివరి క్షణం వరకు సాహిత్యం పట్ల మక్కువ చూపారని అన్నారు. మనిషికి పుట్టుక ఎలా సహజమో, మరణం కూడా అలాగే అలాగే సహజమైనదేనని భావించిన మహెూన్నత వ్యక్తి ఎం.వి.ఆర్ అన్నారు. ఆయన చివరి దశలో రాసిన పుస్తకంతో నిజమైన విశ్వ మానవునిగా పేరు సంపాదించుకున్నారన్నారు. సామాన్యుడి నుండి అసమాన్యుడిగా ఎలా ఎదుగుతారో డాక్టర్ ఎంవిఆర్ జీవితం ఉదాహరణ అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, మార్గ నిర్దేశకుడు, రాజకీయంగా ఎన్నో సేవలు ప్రజలకు అందించి ప్రతి ఒక్కరి హృదయంలో స్థానం సంపాదించుకున్నారని ఈరోజు ఆయన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజలకు సేవ చేయాలనే మంచి ఆలోచన విధానం కలిగిన వ్యక్తి ఎంవిఆర్ అని కొనియాడారు. . పొద్దుటూరులో పుట్టడం ప్రొద్దుటూరు ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. అ ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి. కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కడప మేయర్ సురేష్ బాబు. నిమ్మకాయల సుధాకర్, కవి రచయిత భూమన్, రమణారెడ్డి పెద్ద కుమారుడు మురళీధర్ రెడ్డి చిన్న కుమారు డు మల్లెల రామ్మోహన్ రెడ్డి .ఆప్కాబ్ చైర్మన్ మల్లల ఝాన్సీ రాణి, రమణారెడ్డి కుటుంబ సభ్యులు అభిమానులు వైసీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న విషజ్వరాలు.. ఉక్కిరి బిక్కిరవుతున్న పట్టణ, పల్లెల ప్రజలు

### వైద్యంకు దూరం ప్రభుత్వ ఆసుపత్రులు - రోగులతో కిక్కిరిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు



అరకొర రోగులతో ఖాళీగా దర్శనమస్తున్న బెడ్లు, తేలికపాటి వర్షానికి మురుగు కూపాలుగా మారిన రాజంపేట రహదారులు

**రాజంపేట సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**

వాడ వాడల, పట్టణ ప్రాంతాలలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రభుత్వ వైద్యశాలలలో పల్లె, పట్టణ ప్రాంతాల ప్రజలకు, సరైన వైద్యం అందక, ప్రయివేట్ వైద్యశాలలకు పరుగులు తీసి వైద్యం చేయించుకొంటున్నారు. ఇప్పటికే ప్రజల్లో సరిగా కరోనా భయం వీడలేదు. ఇపరిస్థితులో రాజంపేట డివిజన్ పరిధిలోని అనేకపల్లెలో విషజ్వరాలు సోకి ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. పల్లెలోనే కాదు పట్టణాలలో కూడ మలేరియా, డెంగు, వంటి విషజ్వరాల బారినపడి వ్యాధులతో వణికిపోతు మంచాలు పట్టినాపరిస్థితులు అధికంగా ఉన్నాయి. ముందే గ్రాపంచాయితీలలో సర్పంచులు, అధికారులు పారిశుద్ధ్యం పనులు చేయించడం మరిచారు. ప్రజలు ప్రశ్నిస్తే నిధులు లేవని మేమే ఇబ్బందులు పడుతున్నామని ఒకేమాటతో చెప్పేస్తున్నారు. దీంతో పల్లెలు వీధులు మొదలుకొని, పట్టణ వీధులతో సహా చెత్త, చేదారంతో, ఎక్కడ పడితే అక్కడ, చెత్త కుప్పలు, మురుగుకూపాలు దర్శనం ఇస్తూ దుర్వాసనలు వేదజల్లి ప్రజలను పలు వ్యాధులకు గురిచేస్తున్నాయి. దీనికి తోడు అరకొర వర్షాలు పడితే ఇక వ్యాపించే వ్యాదులు గురించి చెప్పనక్కరలేదు. ఇపరిస్థితులో ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలకోసం, ప్రతిపల్లెలోనూ, పట్టణాలలోనూ, లక్షలు,, కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అన్నివసతులతో ఆసుపత్రి భవనాలను నిర్మించి, మందులకోసం నెల, నెల లక్షల నిధులను కేటాయిస్తుంటే, కనీసం జ్వరం, పులకరం వంటి చిన్న, చిన్న వ్యాదులను కూడ నయం చేయలేని పరిస్థితికి, నేడు ప్రభుత్వ వైద్యధికారులు, వైద్యశాలలు ఉన్నాయంటే, ఇంతకంటే దారుణం ఏముంది. వీటిలో అనేక ఆసుపత్రులు 24గంటలు పనిచేయాల్సినవి ఎన్నో ఉన్నాయి కూడ. అయినా ఎంప్రయోజనం, వారు ఎప్పుడు వస్తారో, ఎంతసేపు ఉంటారో ఎందరికి వైద్యం చేస్తారో వారికే ఎరుక. ఇకమరి 100, పడకలు, 20మందికి పైగా ఉన్న రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి తీరుచూస్తే మరి దారుణం, అంత మంది వైద్యులకు గాను సగం మంది లేరు వారిలో మరీ సగం మంది రాకపోవడం ఇంకా దారుణం. కోట్లతో అన్నివసతులు కల్పించి అనుభవం కల్గిన వైద్యులు ఉన్నప్పటికి, పల్లెలోనూ, పట్టణాలాల్లోను వ్యాదులు అధికంగా ఉన్నాయంటే ఆసుపత్రులు ఏమేరకు ఉపయోగ పడుతున్నాయో, ఎంతమేరా వైద్యసేవలు అందుతున్నాయో చెప్పకనే తెలుస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో, పడకలు ఖాళీగా రోగులను వెక్కిరిస్తుంటే, ప్రయివేట్ ఆసుపత్రులు రోగులతో కిత్తకితలాడుతున్నాయి.

**విషజ్వరాలు అధికం**



పల్లెలోనూ, పట్టణాలలోనూ విషజ్వరాలు అధికంగా ఉన్నాయి. ఎక్కడ పడితే అపరిశుభ్రత అధికంగా ఉంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాదులు వ్యాపిస్తున్నాయి. ఈ విషజ్వరాలు అధికంగా చిన్న పిల్లల్లో ప్రభాలుతున్నాయి. ప్రతి రోజు 300నుంచి 400వరకు ఒపీలు వస్తున్నాయి. వీటిలో 70శాతం మేర విషజ్వరాల కేసులు వస్తున్నాయి. అయితే ఒకరు అర మాత్రమే బెడ్లో జాయిన్ అవుతున్నారు. కొంత మంది వైద్యం చేయించుకొని వెళుతున్నా రు.

-సి.వి. నాగేశ్వర రావు, సూపరింటెంట్, ప్రభుత్వ ఆసుపత్రి, రాజంపేట.

## ఎల్ఐసీ సంస్థ విశిష్ట సేవలందించాలి

– లియోఫీ అధ్యక్షులు శివరామిరెడ్డి

జమ్మలమడుగు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



దేశంలోనే అతిపెద్ద బీమా దిగ్గజ సంస్థ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) పాలసీదారులకు విశిష్ట సేవలు అందించాలని, పాలసీ దారులు కట్టే ప్రీమియంపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తొలగించి పాలసీదారులకు ఇచ్చే బోనస్ రేట్లు పెంచి వారికి మెరుగైన ఫలాలు అందించాలని జమ్మలమడుగు లియాఫీ సంఘం అధ్యక్షులు శివరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎల్ఐసీ సంస్థలో పాలసీలు కట్టే పాలసీదారులకు మెరుగైన సేవలందించి ఏజెంట్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారి సేవలు గుర్తించి కష్టానికి తగిన ప్రతిఫలం అందించాలని ఆయా సమస్యలపై నిరసన కార్యక్రమానికి లియాఫీ నాయకులు, ఎల్ఐసీ ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించకుండా ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో లియాఫీ సంఘం నాయకులు విశ్వేశ్వరయ్య, నారాయణరెడ్డి, గురుశేఖర్, ఓం నమశ్శివాయ, అశోక్‌కుమార్, మరియు వందలాది సంఖ్యలో ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంట నమోదుపై సమావేశం

జమ్మలమడుగు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



ముద్దనూరు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ, వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందితో పంట నమోదు అతెంటికేషన్ పూర్తి చేయుట గురించి సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ పంట నమోదు చేసిన ప్రతి రికార్డును పరిశీలించి వీఏఏ అతెంటికేషన్ చేసి అనంతరం వీఆర్వో అతెంటికేషన్ చేయాలని ఈ ప్రక్రియ అక్టోబరు 3వ తేదీ లోపు పూర్తి చేయాలని అనంతరం 4వ తేదీ నుంచి 10 వరకు ప్రతి రైతు పంట నమోదు చేసిన రికార్డును ఈకేవైసీ చేయించుకున్న తరువాత ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవ సాయశాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, ఎంపీఈవోలు, రెవెన్యూ శాఖ గ్రామ వీఆర్వోలు పాల్గొన్నారు.

## అక్టోబరు 31 నాటికి ఇళ్లు పూర్తి కావాలి

– ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్

పెండ్లిమర్రి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న పక్కా గృహాలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వెలుగు సీసీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 516 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతి సచివాలయంలో లే అవుట్లలో పని జరుగుతోందన్నారు. ఈ గృహాలు అక్టోబరు 31 నాటికి పూర్తి చేయాలని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేవించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిసామన్నారు. కార్యక్రమంలో డీపీవో, ఏపీఎం వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## 3వ విడత వైఎస్ఆర్ చేయూత

జమ్మలమడుగు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



పెద్దముడియం మండలంలో శుక్రవారం వైఎస్ఆర్ మూడో విడత చేయూత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ సుదదా, పెద్దముడియం సర్పంచ్ అమీనా బేగం, మార్కెట్ యార్డు ఛైర్మన్ రమణారెడ్డి, ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ కౌన్సిల్ సభ్యుడు నరసింహులు, ఎంపీడీవో రమణయ్య, తహసీల్దారు జ్యోతి రత్నకుమారి, ఏసీ ధనుంజయ, వైఎస్ఆర్ చేయూత సభ్యులు, వైఎస్ఆర్ క్రాంతి పథం సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం అనంతరం 1463 మంది సభ్యులకు రూ.2.74కోట్లు మెగా చెక్కును లబ్ధిదారులకు అధికారులు అందజేశారు. అనంతరం సీఎం జగన్‌కు పాలాభిషేకం నిర్వహించారు.

## మహేంద్ర హోం ఫైనాన్స్ వేధింపుల నుంచి కాపాడండి

జమ్మలమడుగు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరుకు చెందిన మహేంద్ర హోం ఫైనాన్స్ వారి వేధింపుల నుంచి బాధిత కుటుంబాలను కాపాడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ రామిగాళ్ల శ్రీనివాసులు మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు మాతయ్య మాదిగ ఆధ్వర్యంలో మైలవరం మండలం వేపరాల గ్రామం మాదిగవాడకు చెందిన 11 కుటుంబాల బాధితులు శుక్రవారం కడప జిల్లా కలెక్టర్ విజయ రామరాజును బాధితుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ మానసిక వేధింపులకు గురి చేస్తు మానసికంగా వేధిస్తున్న మహేంద్ర ఫౌనాన్స్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగన్న, ఓబయ్య, మునిశంకర్, చిన్న మునెయ్య, ఓబుల కృష్ణయ్య, పెద్ద కృష్ణయ్య, చిన్నకృష్ణయ్య, వెంకట రాముడు, నడిపి ఓబులేసు, వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, గురుశేఖర్, కోటా రాముడు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ వ్యక్తికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



ద్విచక్రవాహనంలో వెలుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీ కొని వెళ్ళడంతో తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకొంది. మదనపల్లె రూరల్ మండలం పనసమాకులపల్లెకు చెందిన నరసింహులు(44) ద్విచక్ర వాహనంలో సొంత పనుల నిమిత్తం రామ సముద్రంకు బయలుదేరాడు. బయలుదేరిన కొంతదూరం వెళ్ళగానే ఎదురుగా వేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం ఇతన్ని ఢీ కొని వెళ్ళిపోయింది. ఈ ఘటనలో కిందపడిపోయి తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికులు గమనించి 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 30ప్రభాతవార్త:



కడప జిల్లా కొండాపురం దళిత భూ సమస్యలపై విజయవాడ నుండి పోరు మామిళ్ళ మీదుగా వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ మార్కాడి విక్టర్ ప్రసాద్ గురువారం రాత్రి పోరుమామిళ్ళ పట్టణంలోని జిల్లా కలెక్టర్ వి శ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకొని శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై అగ్రకులాల వారి పెత్తనం ఎక్కువైందని దళితుల భూములను రాత్రికి రాత్రి ధనవంతుల పేరు మీద ఆన్‌లైన్ చేయడం, దళితులకు అన్యాయం చేయడం ఈ పద్ధతులను మార్చుకోవాలని వారు పేర్కొన్నారు. పోరుమామిళ్ళ మండలంలోని రంగసము ద్రం గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 479/1, 479/2లకు సంబంధించి దళిత కులానికి చెందిన వీరి సుబ్బారావు భూమిని అగ్రకులస్తులైన అల్లూరయ్య నారాయణకి సంబంధించిన కుటుంబీకులు నకిలీ పాస్ బుక్కులు సృష్టించి ఆన్‌లైన్ చేసుకున్నారని బాధితులు ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు ఆయన స్పందించి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని పోరుమామిళ్ళ ఎస్ఐకు సిఫార్సు

## ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



ఎల్ఐసి ఏజెంట్లు న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ దర్నా ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్ నాయకులు చెక్కారామ్మోహన్, జి.వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ్యమైన డిమాండ్ల కోసం గత 30రోజులుగా నిరసనలు చేపట్టినా సంస్థ మేనేజ్‌మెంటులో చలనం లేకుండా వ్యవహరిస్తోందని తెలిపారు. ప్రపంచంలోనే అగ్రగామి భీమా సంస్థగా అభివృద్ధి కృషి చేస్తే సంస్థ మూలస్థంభాలైన ఏజెంట్లకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వక న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించక దారుణంగా వ్యవహరిస్తొందన్నారు. నిరసనల్లో ఏజెంట్ల యూనియన్ నాయకులు టి.ప్రకాష్, శ్రీనివాసులు నాయుడు, రాజారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, హరిప్రసాద్, మధుసూదన్, ఆదినారాయణ, ప్రసాద్, రంగనాథ్‌రెడ్డి, జ్ఞానేంద్ర, భారీగా ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి

మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆధిత్య ఇంజనీ రింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిత్య కళాశాలలో సైబర్ సెక్యూరిటి, సైబర్ అటాక్ అనే అంశంపై విద్యార్థులకు అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాంకేతిక నైపుణ్యం పెంపొందించు కోవాలన్నారు. నైపుణ్యాలు సాధిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తా యన్నారు. కార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్ సాయిసతీష్, కళాశాల సిఎస్ఈ విభా గాదిపతి శ్రీకాంత్, ప్రోగ్రామ్ కన్వీనర్ జగన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ మూలవిరాట్ విగ్రహం ఏమైంది

మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్

కురబలకోట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



తంబళ్ళపల్లె నియోజకవర్గంలో ప్రసిద్దిగాంచిన మల్లయ్యకొండలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఆలయానికి చెందిన మూలవిరాట్ విగ్రహం మాయమైందని, పాపాగ్ని నదిలోని ఇసుక అక్రమంగా కర్నాటకాకు తరలించి అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ ఆరోపించారు. శుక్రవారం అంగళ్ళులోని భారత్ కళ్యాణ మండపంలో ఆర్టీఎస్ కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదివేడు రిజర్వాయర్ ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా పనులెలా చేపడుతారని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో వైసిపి దౌర్జన్యాలు, భూదందాలు ఎక్కువ అయ్యాయని ఆరో పించారు. టిడిపి అధికారంలోకి వస్తే వాటి భరతం పడుతామని హెచ్చరించారు. రాజంపేట పార్లమెంటరీ టిడిపి అభ్యర్థి గంటా నరహరి మాట్లాడుతూ చంద్రబాబును సిఎంగా చేయడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్తల సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి మాట్లడుతూ వైఎస్ఆర్ సిపి దౌర్జన్యాలు, భూదందాలు ఎక్కువ అయ్యాయని సామాన్య ప్రజలు ఆస్థుల పరిరక్షణ కరువు అవుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రిసోర్స్‌పర్సన్ జేడి మోనిక ఆర్‌టిఎస్‌పై అవగాహన కల్పించారు. దీనిపై నియోజకవర్గంలో జరిగే పరిణామాలపై ఆర్టీఎస్ దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో బాధుడే భాదుడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఇదే స్ఫూర్తితో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు గురువారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, తంబళ్ళపల్లె నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి భూమి రెడ్డి, ఎల్లారెడ్డి, వైజి.రమణ, సూరి, నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యంత్ర 2022 సదస్సు

పులివెందుల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



పులివెందుల జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో రెండో రోజు శుక్రవారం నిర్వహించిన యంత్ర 2022 సదస్సు విద్యార్థుల మేథస్సుకు ఎంతో దోహద పడిందని అతిథులు పేర్కొన్నారు. మెకానికల్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో వెహికల్ డయాగ్నసిస్ వర్క్‌షాప్‌లో వివిధ వాహనాలకు సంబంధించి లోపాలను వివరిస్తూ వాటిని ప్రాక్టికల్‌గా ఎలా అధిగమించాలో విద్యార్థులు పరిశీలించి సమస్య పరిష్కారానికి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగం సిబ్బంది జయదత్తారెడ్డి, రైడర్లు నాగరాజు, రాఫేష్, విశ్వనాథరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేంపల్లెలో వనవిహారిణిగా వాసవిమాత

వేంపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



వేంపల్లెలోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారు శుక్రవారం సాయంత్రం వన విహారిణిదేవిగా భక్తాదులకు దర్శన మిచ్చి నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు, దసరా కన్వీనర్లు బైరిశెట్టి బాలగంగాధర్, దొంతు సుమన్, ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు. రాత్రి 7.00గంటలకు అమ్మవారిశాలలో అమ్మవారు మోహినిదేవిగా దర్శన మిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు బచ్చు సుబ్బా రావు, కార్యదర్శి దియ్యల చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు పోలేపల్లె సుమన్, కార్యదర్శి దొంతు సతీష్, సహాయ కార్యదర్శి కామిశెట్టి సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

వేంపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



గర్భిణులు, బాలింతలు, వృద్ధులు మంచి పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్6 ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ అనూషరాజ్ సూచనలు ఇచ్చారు. శుక్రవారం ఇడుపులపాయలోని మల్లేలమ్మ తండాలో ర్యాలీగా వెళ్లి ప్రజలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అనారోగ్యం లేకుండా ఆరోగ్యపరమైన జీవనశైలిని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## వనవిహారిణిదేవిగా శ్రీవాసవిమాత

పులివెందుల రూరల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



పులివెందులలోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీవాసవిమాత అమ్మవారు వనవిహారిణి దేవిగా శుక్రవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం ఆలయంలో తోటోత్సవం నిర్వహించారు. రాత్రి అమ్మవారు శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అంకాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిదేవిగా భక్తాదులకు దర్శనం ఇచ్చారు. కళాకారులు ప్రదర్శించిన చెక్కభజన అందరినీ ఆకట్టుకుంది.

## వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తే వైకాపా పతనం

వేంపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :



రాష్ట్రంలో వ్యవసాయ మోటర్లకు విద్యుత్తు మీటర్లు బిగిస్తే వైఎస్ఆర్‌సీపీ పతనం తప్పదని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి హెచ్చరిం చారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2023 మార్చి చివరి నాటికి రాష్ట్రంలో 18లక్షల వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్‌మీటర్లు బిగించే కార్యక్రమం పూర్తవు తుందని రాష్ట్ర ఇంధన విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పడం దురదృష్టకరం అన్నారు. ఇది రైతు వ్యతిరేక చర్య అని, రైతుల మెడలకు ఉరి తాళ్లు బిగించడంతో సమానం అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం కా ంగ్రెస్ పార్టీ మానస పథకం అన్నారు. 2004 కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇది ప్రధాన అంశం అని, ఆనాడు చంద్రబాబుతో సహా టీడీపీ నాయకులు ఈ పథకాన్ని వ్యతిరేకించారన్నారు. అయినప్పటికీ వ్యవసాయం దండగ కాదు.. పండుగ కావాలన్న సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన తరువాత ఫైలుపై మొదటి సంతకం చేసి 2004 మే14న ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. అప్పటి నుండి రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, దీంతో జాతీయ స్థాయిలో 2వ స్థానంలో ఉందన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దుల ఈడ్చని సేద్యం బాగుపడవని తెలిపారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే నిర్ణయాన్ని జగన్ ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. లేకపోతే రైతులే తగిన బుద్ది చెబుతారని తులసిరెడ్డి అన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శ్రద్ధ వహించాలి

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రోజు రోజుకు ఎక్కువవుతాయని అందువల్ల సీజ నల్ వ్యాధులు ప్రబలకుండా ఆయా పరిధి లోని ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది ప్రజ లకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి సీజనల్ వ్యాధులపై వారికి అవ గాహన కల్పించాలని వైద్యులు గురు మహేష్ తెలిపారు. మండలంలో పలుచోట్ల కలుషిత నీరు, ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల సీజనల వ్యాదులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు వైద్యాధి కారులు దగ్గరుండి పలు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలపాలని ఆయన సూచించారు.

## మున్సిపల్ సమావేశానికి మీడియాను అనుమతించని పోలీసులు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 29, ప్రభాతరవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీముని పల్లి లక్ష్మీ దేవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సాధారణ మున్సిపల్ సమావేశానికి పోలీ సులు మీడియాను అనుమతించలేదు. ప్రజాసమస్యలపై చర్చించే మున్సిపల్ పాలకమండలి సమావేశంలో ప్రజలకు సమాచారం అందించే పత్రికలు వార్త ప్రసార మాధ్యమాల ప్రతినిధులను పోలీ సులు అనుమతించకపోవడం విడ్డూరంగా ఉంది. మీడియా మిత్రులందరూ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా బైఠాయిం చారు. దీనికి సంబంధించి మీడియా ప్రతినిధులను ఎందుకు అనుమతించ లేదని పోలీసులను ప్రశ్నించగా మున్సిపల్ పాలకవర్గం లేఖ మేరకే మీడియా ప్రతినిధులను అనుమతి నిరాకరించామని పేర్కొన్నారు కానీ పాలకమండలి సభ్యులు పోలీసులకు ఎలాంటి లేఖను ఇవ్వలేదని మీడియా ప్రతినిధులకు తెలపడం విశేషం. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఏ మేరకు ఉంటుందో మనందరికీ తెలిసిందే కానీ అలాంటి మీడియాను ప్రజా సమస్యలను చర్చించే మున్సిపల్ పాలకమండలి సమావేశంలో మీడియాను ఎందుకు అనుమతించలేదో ఎవరికి అర్థం కాని ప్రశ్నగా మిగిలింది.

## వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

రాజంపేట అర్బన్2, సెప్టెంబరు 30 ప్రభాతవార్త



మండలంలోని సుందువారిపల్లెలో శుక్రవారం శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణోత్సవానికి సుందువారిపల్లె, మిట్టమీదపల్లె, కొల్లావారిపల్లె, మేకావారిపల్లె, శవనవారిపల్లె, కొమ్మివారిపల్లె గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. వేదమంత్రోచ్చరణల మధ్య స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం కార్య క్రమంలో తెలుగు దేశంపార్టీ సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విశాలాక్షి పాహిమామ్...శరన్నవరాత్రి ఉత్సవాల్లో

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిశాల, వీరచౌడేశ్వరి ఆలయం, సాధు కామాక్షుమ్మ ఆలయాల్లో ఘనంగా అలంకారాలు జరిగాయి. ఉదయం వేదమంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. స్థానిక అమ్మవారిశాలలో మోహినిదేవి అలంకారంలో వాసవిమాత భక్తులకు దర్శనమిచ్చారు. మోహినిసేవ అలంకారంలో సందర్భంగా ఆలయంలో పచ్చని ఆకులతో, మొక్కలతో తోట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేలాదిగా భక్తులు పోటెత్తారు. అలాగే చౌడేశ్వరి ఆలయంలో విశాలాక్షిదేవిగా జగజ్జనని దర్శనమిచ్చారు.

## అంగన్వాడి చిన్నారులకు చక్కటి ఆహారం అందించాలి

రైల్వేకోడూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అంగన్వాడి సిబ్బంది చిన్నారులకు చక్కటి పౌష్టిక ఆహారాన్ని అందించాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీని వాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశిల్దారు కార్యాలయంలో అంగ న్వాడి పౌష్టిక వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడి కార్యకర్తలకు జీతాలు పెంచడంలోను, రాష్ట్రంలో అంగన్వాడిలకు చక్కటి వసతులను ఏర్పాటు చేసి చిన్నారులను బాల్యదశ నుంచే విద్యాబుద్ధులు, జ్ఞానోత్పత్తిని తెలియ జేసేందుకు అంగన్వాడి సెంటర్‌లు అద్భుతంగా పని చేస్తున్నాయని అదేవిధంగా వారి సేవలను గుర్తిస్తూ పోషక వారత్సవాల సందర్భంగా అంగన్వాడి కార్యకర్త లకు సెల్‌ఫోన్లను అందజేయడం జరుగుతున్నదని అన్నారు. పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చిన్నారుల కోసం అంగన్వాడి లకు ఎన్నో సదుపాయాలను ఏర్పాటు చేసి వారి భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులుగా పని చేస్తున్నాయని అన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడిలు చిన్నారులకు చక్కటి వసతులతో పాటు అత్యంత విలువైన పోషక ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్వాడి సిబ్బంది వసతులతో కల్పించి వారి జీతా లను పెంచి చిన్నారులకు చక్కటి ఆహార వసతులను ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, తహశిల్దారు రామోహన్, ఎంపిడిఒ నాగార్జున, సర్పంచ్‌లు శివయ్య, నాయిని హరి క్రిష్ణారెడ్డి, గోపి, రామక్రిష్ణ, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 13 లక్షలతో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలో గ్రామ పంచాయతి నిధులతో గత ఎంపిటిసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విజయవంతంగా పూర్తి చేసి రామ్‌నగర్‌లోను, రంగనాయకులపేటలోను సిసి రోడ్లను విజయవంతంగా ప్రారంభిస్తున్నామని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామ్‌నగర్‌లో 7 లక్షలతోను, రంగనాయకులపేట 6 లక్షలతో సిసి రోడ్లను ఉపసర్పంచ్ తోట శివసాయి ఆధ్వర్యంలో నాణ్యతకు ఎటువంటి రాజీలేకుండా చక్కటి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు మండలంలో గ్రామ పంచాయతి నిధులతో రానున్న రోజుల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లను ఏర్పాటు చేసి ప్రజల అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. పూర్తి స్థాయిలో కోడూరు గ్రామ పంచాయతి నిధులతో మౌళిక వసతులను, తాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజి వంటి తదితర వసతులను రైల్వేకోడూరు గ్రామ పంచాయతి విజయవంతంగా ఏర్పాటు చేసిందని, పన్నుల రాబడిలోను, ప్లాస్టిక్ నిషేదించడంలోను కోడూరు గ్రామ పంచాయతి జిల్లాలో నంబర్‌వన్ స్థాయికి వస్తుందని అందుకు సహకరిస్తున్న ఉపసర్పంచ్ తోట శివసాయి అభినందనీయులని ఆయన అన్నారు. అభివృద్ధిలో రాజీలేని విధంగా కోడూరు గ్రామ పంచాయతి అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతిగా ఎదగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి అధ్యక్షులు పంజం సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్ బుడిగి శివయ్య, రమేష్, నాగేంద్ర, ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మోహిని అలంకారంలో శ్రీ వాసవి మాత

చిట్వేలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త



చిట్వేలి అమ్మవారిశాలలో శరన్నవ రాత్రి ఉతవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం మోహిని అలంకారంలో శ్రీ వాసవి మాత భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అమ్మవారి మూల విగ్రహానికి అభిషేకాలు, అలంకరణలు, హారతులు, ప్రత్యేక పూజలను వేదమంత్రాల మధ్య అర్చకులు చెరుకుమూడి విశ్వనాథశాస్త్రి, సహ అర్చకులు నిర్వహించారు. మండల తహశిల్దారు మురళీకృష్ణ ఉదయం అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆలయ కమిటి సభ్యులు, పూజారులు పూజలు నిర్వహించి ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించారు. తదుపరి ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్ష, ఉపాధ్యక్ష , ట్రెజరర్, సభ్యులైన దోర్నాదుల శోభాదేవి, పాలెంపల్లి భారతి, కామిశెట్టి భవాని, దోర్నా దుల కవిత, నాగమణి, విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారికి తులాభారం కార్య క్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించగా భక్తులందరూ తమ శక్తికొలది నాణేల రూపంలో అమ్మవారి తులాభారానికి కానుకలు సమర్పించారు. సాయంత్రం రాజా, శివప్రసాద్, సూర్య, నాని, శ్రీను అమ్మవారిని పలు రకాలపూలతో, ఆభరణాలతో మోహిని రూపంలో అలంకరింపజేశారు. ఆర్య వైశ్యులు ఉభయదాతలుగా నిలిచి ఆర్య వైశ్యులకు భోజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులందరికి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య అద్యక్షులు కామిశెట్టి సుబ్రమణ్యం, సభ్యులు కోటా సుధాకర్, టివి సుబ్రమణ్యం, నూతి సత్యం, ఆదూరి శ్రీనివాసులు, ఇవి శేషయ్య, బొంతల నాగేశ్వరరావు తెలిపారు. ఆర్యవైశ్య యువత పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్ చేయూత

చిట్వేలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త

చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హాజరు కానున్నారని ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పోరాటయోధుడు ఎంవిఆర్ : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామ లం చేయాలని రాయలసీమ ప్రాంతం మీద ఉన్న ప్రేమ అభిమానంతోనే అన్ని జిల్లాలు పర్యటించి ప్రజల స్థితి గతులు తెలుసుకున్న గొప్ప నాయకుడు ఎంవిఆర్ అని నిత్యం ప్రొద్దుటూరు ప్రాంతం అభివృద్ధిలోకి తీసుకురావాలన్న తపన కలిగిన వ్యక్తిగా, నిలిచిపోయారని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు.శుక్రవారం సాయంత్రం ఎంవిఆర్ మొదటి వర్ధంతి సందర్భంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో నవ్వుతూ పోరాటం చేసిన అలుపెరుగని యోధుడు, దీశాలి ఎంవిఆర్ అని ,ఎన్నికల్లో ఎవరికి సహకరిం చకుండా స్వతంత్రంగా పోటీ చేసే ఆయన తనకు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపునకు సహకరించినందుకు ఆయనక సహకరిస్తానని అన్నారు.

## పేరుకే వైఎస్సార్ జలకల



పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 30ప్రభాతవార్త:

నవరత్నాల్లో పేరుతో జగన్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వైఎస్సార్ జలకల పథకం రైతులకు ఉచిత బోరు మోటర్ల ఏర్పాటు పథకం పేరు ఉగొప్ప, ఊరు దిబ్బ అన్న సామెతగా నత్తనడకన సాగుతోందని తెలుగుదేశం పార్టీ పోరుమామిళ్ళ మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి యనమల సుధాకర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పోరుమామిళ్ళలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుపేద రైతులకు ఉచితంగా బోర్లు తవ్విస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారని అయితే మండలంలో కనీసం 10 శాతం బోర్లు కూడా ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలు వ్యవసాయ దారుల వాస్తవాలను తెలుసుకుని మాటలు చెప్పి మోసం చేసి నమ్మించేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి 2024లో జరగబోవు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం మాజీ బోర్డు మెంబర్ సీత, వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ ఎస్.ఎం.బాషా, పట్టణ అధ్యక్షుడు మస్తాన్ వలి, టిడిపి నాయకులు తోట జనార్దన్, మాజీ వార్డు మెంబర్ వెంకటకృష్ణ, దార్వేశ్‌మోద్దీన్‌లు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my clint m/s shriram city union finance ltd, proddatur branch issues the following notice to the General public my client intend to grant loan to smt.Polaka Sivananda Reddy s/o Jeevan Reddy all are residents of Door No9/602, Sunnabatti Street, Proddutur, Kadapa District. by motgages,sale agreements,cour attachments,court disputes, etc, shall be informed to the addresses mentioned below within 7days. from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

Schedule of property

Schedule-(Property Under doacument No.443/2022)

Y.S.R.Kadapa District, Proddatur Sub District, Proddatur mandal, kothapallePanchayath Ward No.10, Jamespeta area, Modameedipalle village fealds, the site plat No.10 is situated in Sy.No.249,and252 to an extent of Ac.0-09 cents and 933square links or 0.045 hectares at present there are house bearing Door No.10/280-20-2,and 10/280-20-2A is, bounded on:- East: Vacant Site of chelluboyina Subbarayudu: West: Vacant site of chelluboyina venkata ramana: North: 45 links width joint rastal; South: Vacant site of chelluboyina ramakrishna;

Measurments : East to West; on north side 55 ft. or 16.764 mts East to West; on north side 50 ft. or 15.240 mts and North to South; on east side 80feet 9inches or 24.613 meters wich includes half right in the rasta on north sideNorth to South; on west side 85feet or 25.908 meters wich includes half right in the rasta on north side,,

ADVOCATE PRODDATUR, G.PARAMESWAR KUMAR

# సంక్షేమపథకాలను ప్రజల్లోకితీసుకెళ్ళండి : డిఎల్‌డివో

పెద్దమండ్యం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న స క్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని డిఎల్‌డివో లక్ష్మీపతి అన్నారు. శుక్రవారం మండలంలోని సచివాలయం వెల్‌ఫేర్, ఇంజనీర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హౌసింగ్ ఇండ్లను ఈ సంవత్సరం ఆఖరు వరకూ పూర్తి చేయా లన్నారు. అసంపూర్తిగా ఉన్న వాటికి బిల్లులు చెల్లిం చి పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రతిఇంటికి తిరు గుతూ పథకాలు అందుతున్నాయా లేదా ఎందుకు అందలేదో తెలుసుకుని సమస్యను గుర్తించి పరిష్కరించే బాధ్యతలను చేపట్టాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చాలాసీరియస్‌గా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో వెంక టేశ్వర్‌రావ్, ఈవోఆర్డీ జనార్దన

# బియ్యం గోడౌంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త



లక్కిరెడ్డిపల్లెలోని నిత్యావసర సరుకుల గోడౌమును శుక్రవారం కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ బియ్యం, చక్కెర, పామాయిల్ పరిశీలించారు. నెల చివరి కావడంతో నిత్యావసర సరుకులు, అక్టోబరు నెలకు సంబంధించి అన్ని వస్తువులు గోదాము చేరుకున్నాయి. లక్కి రెడ్డిపల్లె రామాపురం గాలివీడు మండలాలకు చెందిన నిత్యావసర సరుకులు గోదావరి వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వచ్చిన సరుకులు రికార్డులను ఆయన పరిశీలించారు. అన్ని రికార్డు ప్రకారం నిత్యావసర సరుకులు ఉన్నాయని 32 కేజీలు మిగులుగా ఉన్నాయని ఆయన తెలిపారు. గోదాములో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా ప్రభుత్వం గట్టి నిఘా ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది రామరాజు, సుబ్బరాయుడు, రాజారెడ్డి, డీటీ మల్లికార్జున పాల్గొన్నారు.

# అర్హులందరికి నవరత్న పథకాలు అమలు

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



పట్టణంలో అర్హులైన వారందరికి నవరత్న పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 9వ వార్డు బర్మావీధి, సుభాస్‌రోడ్డు నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. నవరత్న పథకాల ద్వారా లబ్దిపొందుతున్న వారి ఇళ్ళ వద్దకు వెళ్ళి అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టా రన్నారు. ముఖ్యంగా పక్కాగృహాలు, పెన్షన్లు, అమ్మఒడి, విద్యాకానుక, నేతన్న నేస్తం, వాహనమిత్ర లాంటి పథకాలు ఎన్నో మంజూరు చేశారన్నారు. పాద యాత్రల్లో ఇచ్చిన హామీల్లో 95శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీల, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్ ఎస్.వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, రామిశెట్టి శివయ్య, భానుప్రకాష్, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, నాయకులు రఫీ, శీలం రమేష్, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఛైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాదారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుల్లో శానిటేషన్ పారిశుద్ధ్య నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దోమల నివారణకు ఉదయం, సాయంత్రం ఫాగింగ్ యంత్రాలతో ఫాగింగ్ చేయడం జరుగుతోందన్నారు. వార్డుల్లో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గడప గడపలో ప్రజలు విన్నవించుకొన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు మున్సిపల్ నిధులు కేటాయించడానికి మున్సిపల్ అజెండాలో పేర్కొన్నారని, కాగా ఆసుపత్రికి ఇచ్చే నిధులు తిరిగి మళ్ళీ ఆసుపత్రి నుంచి మున్సిపాలిటికి ప్రభుత్వమే నిధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులపై కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అజెండాలో పేర్కొన్న 19అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, వైస్ ఛైర్మెన్ నూర్ అజాం, కౌన్సిలర్లు ఆర్‌వి. శివారెడ్డి, పాల్ చంద్రశేఖర్, ఎస్‌వి. రమణ, శారదా, ఖాజా, శివయ్య, నాగార్జున, ఆర్ఓ పల్లవి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వీపర్లకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి : ఏఐటియుసి

మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



మున్సిపల్ పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలో స్వీపర్లుగా పనిచేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయని వెంటనే చెల్లించాలని తెలిపారు. వీరికి నెలకు రూ.3500లు ఇచ్చే వేతనాన్ని రూ.26వేలుగా పెంచి ఇవ్వాలని, ఈపీఎస్, ఈఎస్ఐ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఆర్‌డి, కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి దేవా, ఉపాధ్యక్షులు తిరుమలప్ప, గోపాల్ పాల్గొన్నారు.

# 7వవార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రొద్దుటూరు గోపాలక సంఘం పరిధిలోని ఏడవ వార్డులో కౌన్సిలర్ గుర్రం లావణ్య వైసీపీ యువ నాయకులు గుర్రం రవిప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం గోకుల్‌నగర్‌లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి తీరు తెన్ను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోకుల్‌నగర్‌లో రోడ్లు కాలువలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని ప్రజలు ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే త్వరితగతిన రోడ్లు కాలువలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ కమల్ భాష కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ అధ్యక్షులు ద్వార్శల భాస్కర్ రెడ్డి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగడాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ మాదిగ వైసిపి నాయకులు ఎద్దుల రాయపరెడ్డి వార్డు వైసిపి నాయకులు లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్, లింగమయ్య, శ్రీనివాస యాదవ్, రవికుమార్ పాల్గొన్నారు.

# మీ సేవ కోసం.. మా కుటుంబం అంకితమవుతాం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



సదా మీ సేవ కోసం మా కుటుంబం మొత్తం అంకితమయ్యామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మహిళలతో భావోద్వేగంగా చెప్పారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన తంబళ్లపల్లె పంచాయతీ చేలూరి వాండ్లపల్లి, మల్లికార్జున కాలనీ, సాలెవీధితో పాటు పలు వీధులు ప్రతి గడప సందర్శించి వారి సమస్యలను ఆఇలకించారు. ఈ సందర్భంగా పలు చోట్ల మహిళలు తమకు ప్రభుత్వం నుంచి పెన్షన్, జగనన్న చేయూత, జగనన్న విద్యా దీవెన, అమ్మఒడితో పాటు పలు సంక్షేమ పథకాలు స్థానిక వాలంటీర్లు సకాలంలో అందిస్తున్నట్లు చెప్పడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి తన వంతు బాధ్యతతో పాటు మానవత్వంతో ప్రజలకు సేవ చేసి తద్వారా పని చేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. నేడు సీఎం జగన్ ఎన్నో అభివృద్ధి పథకాలతో సేవ చేస్తుండా ఆయన స్ఫూర్తితో మనం సైతం ప్రజా సేవకు అంకితం అయితే రాబోయే రోజుల్లో ప్రజలు ఘనంగా ఆశీర్వదిస్తారని ఇందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని సూచించారు. ఆయన వెంట ఎంపీపీ అనసూయ, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, సర్పంచులు నీలూ మైనుద్దీన్, శ్రీనివాసులు, ఆర్‌బీకే ఛైర్మన్‌రెడ్డి మల్ రెడ్డి, పద్మశాలి రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, కోఆప్షన్ మెంబర్ జమాల్‌బాషా, బీసీ నాయకుడు రామ్మూర్తి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, పలు శాఖల ఏఈలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో బాస్ విస్తరణకు శ్రీకారం చుడతాం

– జిల్లా బాస్ కన్వీనర్ ముత్యాల మోహన్

తంబళ్లపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త



తంబళ్లపల్లె నియోజకవర్గంలో భార తీయ అంబేద్కర్ సేన విస్తరణకు శ్రీకారం చుడతామని అన్నమయ్య జిల్లా బాస్ కన్వీనర్ ముత్యాల మోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ భారతీయ అంబేద్కర్ సేవ వ్యవస్థపకులు పీటీఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు అక్టోబరు 2న తంబళ్లపల్లె జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్థాయి కమిటీ ఎన్నికలు నిర్వ హిస్తామని చెప్పారు. కులమతాల కతీతంగా సమాజ శ్రేయస్సు కోసం అన్ని వర్గాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా బాస్ ఆవిర్భవించినట్లు ఆయన చెప్పారు. దేశభక్తి, వినయం, విధేయత, శాంతియుత పరివర్తన, రక్తపాత రహిత విప్లవ భావాలు, సాంఘిక సమానత్వం, నిరుపేద ప్రజల శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరూ బాస్ కమిటీలో చేరవచ్చునని పిలుపు నిచ్చారు.

# వంద శాతం డ్రాపౌట్స్ క్లియర్ చేయాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త

కడప డివిజన్ పరిధిలోని అన్ని యాజమాన్యాలలో చదువుతున్న విద్యార్థులు డ్రాపౌట్స్ బాక్స్ నుంచి వెంటనే క్లియర్ చేసి విద్యార్థి చదువుతున్న పాఠశాలలో ఎక్కించాలని కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కడప మండలంలోని మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ ఆధ్వర్యంలో కడప మండల కేంద్రంలోని క్లస్టర్ రీసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ), కంప్యూటర్ ఆపరేటర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లతో డ్రాపౌట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మొత్తం రాపోర్ట్స్‌లో ఎక్కువ శాతం అర్బన్ ప్రాంతా ల్లో ఉన్నందున క్లస్టర్ రీసోర్స్ పర్సన్లు తమ పరిధిలోని పాఠశాలల్లో డ్రాపౌట్స్‌లో ఉన్న విద్యార్థులను వివరాలను వ్యక్తిగతంగా సేకరించి వారు చదువుతున్న పాఠశాలలో చేర్పించాలని లేదా మరేదైనా కారణం వల్ల విద్యార్థి పాఠశాలకు వెళ్ల నట్లయితే అందుకు సంబంధించిన ధ్రువీకరణ అందజేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మరణించిన విద్యార్థుల వివరాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లి విద్యా భ్యాసం చేస్తున్న విద్యార్థుల వివరాలను ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రత్యే కంగా గుర్తించాలని ఆదేశించారు.

# శ్రీ అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు

మదనపల్లె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



దసరా మహోత్సవంలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారిని శ్రీఅన్న పూర్ణదేవి అలంకరణలో పూజించారు. అమ్మవారికి నెహ్రూబజార్‌కు చెందిన భక్తు లు మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మ వారికి సారె తీసుకొని గుడిలో సమర్పించి శ్రీ వాసవీ శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణ చేసి దర్శించుకొన్నారు. ఉదయం 6గంట లకు సుప్రపాత సేవతో ప్రారంభించి భక్తులు పూజాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఐదు రోజులుగా దసరా మహోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం, యువజన సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉతవాలు జరిగాయి.

# వృద్ధుడు అదృశ్యం కేసు నమోదు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



వృద్ధుడు అధృశ్యమైన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు మదనపల్లె రెండవ పట్టణ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. పట్టణంలోని శివాజీనగర్‌కు చెందిన గాలివీటి వెంకటరమణ (74) గత పదిరోజులు క్రితం బయట వెళ్ళాడు. తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో కుమారులు వెంకటేశ్వరనాయుడు, నాగరాజు నాయుడులు తమ సమీప బంధువులు, ఊర్లల్లో, ఇళ్ళల్లో పలు ప్రాంతాల్లో తండ్రి ఆచూకి కోసం వెతికారు. ఎక్కడా లభ్యం కాకపోవడంతో శుక్రవారం రెండవ పట్టణ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వృద్ధుని ఆచూకి తెలిసిన వారు 9000482810కు ఫోన్ చేయాల్సిందిగా కోరారు.

# గుండెపోటుతో సర్వేయర్ మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :



ప్రభుత్వ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్‌బాబు గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మదన పల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తూ ఇందిరానగర్ లో కాపురం ఉంటున్నా ప్రసాద్‌బాబు (55) గుండెపోటుతో మృతి చెందాడు. విధులు నిర్వహించుకొని ప్రసాద్‌బాబు ఇంటికొచ్చి సరదాగా స్నేహితులతో కలసి వాకింగ్ చేసుకొని రాత్రికి ఇంటికి చేరు కొన్నాడు. ఇంట్లో కుర్చీలో కూర్చున్నచోటే కుప్పకూలడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునిది గుర్రంకొండ మండలం మర్రిపాడు స్వగ్రామం. ఇతని మృతి కుటుంబంతో పాటు తోటి ఉద్యోగుల్లో విషాదం అలుముకొంది.

# 2న ఉచిత వైద్య శిబిరం

పులివెందుల రూరల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :

పులివెందులలోని డాక్టర్ ఈసీ గంగిరెడ్డి హాస్పిటల్‌లో అక్టోబర్ 2వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 2.00గంటల వరకు స్త్రీలు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, గుండె సంబంధించిన వ్యాధులు, ఆర్థోపెడిక్, కీళ్ల నొప్పులకు సంబంధించి తదితర వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

కడప ఏడురోడ్లు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:




కడప జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా రోగుల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి గంగా సురేష్, అధ్యక్షులు దస్తగిరి కోరారు. శుక్రవారం రారా గ్రంథాలయంలో వారు విలేకరులతో మాట్లా డుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యం వైద్యులను దేవుళ్లుగా ప్రజలు భావిస్తారని అయితే కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు వైద్యం చేయించుకు నేందుకు ఆసుపత్రులకు వెళ్తే రక రకాల పేరుతో టెస్టులు చేయించి 1, 2 రోజుల్లో నయం అయ్యే రోగాన్ని వారం, 10 రోజుల పాటు వైద్యం చేయాలని ఆసుపత్రిలో ఉంటూ వైద్యం చేయించుకోవాలని చెబుతూ వేల రూపాయలు గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి సిబ్బంది టెస్టుల పేరుతో విచ్చల విడిగా దోపిడీ చేస్తున్నా జిల్లా అధికారులు, వైద్యశాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రైవేటు ఆసు పత్రుల నుంచి, ఫార్మా కంపెనీల నుంచి జిల్లా అధికారులు వాటా తీసుకుంటు న్నారు కాబట్టే వాటిపైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రైవేటు ఆసుపత్రులలో దోపిడీ అరికట్టాలని లేనిపక్షంలో ఆసుపత్రిలో ముందే ల్యాబ్‌ల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏఐ వై ఎఫ్ నగర కార్యదర్శి చైతన్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ నాగేంద్ర, నాగార్జున, రాజేష్‌లు పాల్గొన్నారు.

# కొద్దిపాటి వర్షానికి రోడ్లు జలమయం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



మండలంలోని దిన్నెపాడు పంచాయతీలోని పర్వతరెడ్డిగారిపల్లెలో బస్టాండు సమీపంలో శుక్రవారం కురిసిన వర్షానికి బస్టాండు రోడ్లన్నీ జలమయ మయ్యాయి. ఈ మార్గాన లక్కిరెడ్డిపల్లె కడప బస్సులు వెళ్తాయి. అలాగే ఇటు వైపు నరసింహరాజుగారిపల్లి, బి.ఎర్రగుడి గ్రామాలకు వెళ్తాయి. మధ్యలో మోకాళ్ల వరకు నీళ్లు చేరడంతో కాలినడకదారులు ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ గుంతలు ఉంటాయని ప్రమాదాలకు గురవుతున్నామని ప్రయాణికులు భయపడుతూ ఈ దారిన వెళ్లాలంటే జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిమెంటు రోడ్లు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# నూతన పాలిటెక్నిక్ కళాశాల భవనాలు ప్రారంభం

కడప, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

స్థానిక పట్టణంలోని డిగ్రీ కళాశాల వద్ద నూతనంగా రూ.7.65కోట్లతో నిర్మించిన కళాశాల భవనాలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, సి.కె.దిన్నె జడ్పీ టీసీ నరేన్ రామాంజనేయరెడ్డిలు సంయుక్తంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కళాశాలకు కావాల్సిన ఫర్నీచర్, మినరల్ ప్లాంట్‌తో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తా మన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం వారి ముగ్గురిని కాంట్రాక్టరు, కుప్పూరు మోహన్‌రెడ్డి, కాంట్రాక్టర్ తనయుడు 18వ వార్డు కౌన్సిలర్ కుప్పూరు సుదర్శన్‌రెడ్డిలు సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్‌ను అక్కడ ఉన్న సిబ్బందిని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ పుల్లారెడ్డి, నగర వైస్‌ఛైర్మన్ సాదిక్ శ్రీనివాసులరెడ్డి, నాలుగో వార్డు కౌన్సిలర్ రాజోలి నిఖిల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సీఎస్ నారాయణరెడ్డి, పొడదుర్తి మాజీ సర్పంచ్ శ్రీరామ్ రమణ, ఆర్వీఎన్ఆర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, అధికారులు, అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన పాగేరు వంతెన

కడప, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



కమలాపురం – ఖాజీపేట మార్గంలో పాగేరు వంతెన కుప్పకూలి పోయింది. గత 2 రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాగేరు వంతెన కూలిపోవడంతో కమలా పురం నుంచి ఖాజీపేట, గంగవరం వెళ్లాల్సిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో పాపాగ్ని వంతెన కూలిపోవడంతో పాగేరు వంతెనపై భారీ వాహనాలను అనుమతించిన పోలీసులు ఇప్పుడు పాగేరు వంతెన కూలి పోవడంతో అటువైపు వెళ్లాల్సిన వాహనదారులు ప్రజలు తీవ్ర అవస్థలు పడు తున్నారు. కడప, కమలాపురం అప్రోచ్ రోడ్డు కూడా గుంతలు ఏర్పడి కొట్టుకొని పోవడానికి సిద్ధంగా ఉంది. అదే జరిగితే కమలా పురం, తాడి పత్రి జాతీయ రహ దారిపై కమలాపురం – ఖాజీపేట మార్గంలో ఉండే అత్యవ సర వంతెన పాగేరు వంక కూడా కూలిపోవడంతో కమలాపురం మీదుగా రాక పోకలు స్తంభించిపోనున్నాయి.

# రోడ్లు మెయింటెనెన్స్ చేపట్టకపోతే ఎస్ఈ కార్యాలయం ముట్టడిస్తాం : సీపీఐ

కడప ఏడురోడ్లు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



జిల్లాలో రహదారులు, భవనాల శాఖాధికారులు నిర్లక్ష్యం పతాక స్థాయికి చేరిందని ఎక్కడ చూసినా ప్రధాన రహ దారులు చెరువులను తలపించే విధంగా ఉన్నాయని రహదారులు పూర్తిగా ఛిద్రం అయితే కనీసం మరమ్మతులు చేసే నాథుడే కరవయ్యారని ఇలాగే కొనసాగితే ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడించాల్సి వస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. స్థానిక అల్మాస్‌పేటలోని వంతెన, వినాయకనగర్ ప్రాంతాల్లో సీపీఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ అల్మాస్‌పేట వంతెన రోడ్లు భవ నాల శాఖాధికారులు మెయింటె నెన్స్ లేక వంతెనకు ఇరువైపులా మట్టి పేరుకు పోయి చెట్లు పెరిగిపోతున్నాయని నీరు నిల్వ ఉండడం మూలంగా వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని తెలి పారు. రోజు ఈ మార్గంలో వందలాది వాహనాలు వెళ్తుంటాయని గుర్తు చేశారు. ప్రధాన రహదారులలో నీరు నిల్వ లేకుండా చూడాలని గుంతలను ఎప్పటి కప్పుడు పూడ్చి ప్రమాదాలను నివారించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు మొద్దు నిద్ర, గాఢ నిద్ర విడనాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి కేసీ బాదుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం, వేణు గోపాల్, నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుదాకర్, మనోహర్‌రెడ్డి, బండెల ఓబయ్య, మునయ్య, పుష్పరాజ్, శంకర్ నాయక్, బ్రహ్మం, మైనుద్దీన్, దస్తగిరి, నాగేంద్ర, సునీల్, పక్కీరప్ప పాల్గొన్నారు.

# ఖూన్‌కారిస్తా కోసం మక్కాలో ప్రార్థనలు

కడప ఏడురోడ్లు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:




ముస్లింల పుణ్య స్థలం సౌదీలోని మక్కాలో ఉమ్రా చేయడానికి వెళ్లిన 45 సార్లు రక్తదానం చేసిన రక్తదాత మస్తాన్ ఖూన్‌కా రిస్తా ఛైర్మన్ ఎం.తారీఖ్ అలీ, రక్తదానం చేసే ప్రతి రక్తదాత కోసం తన వంతు ప్రార్థనలు చేసి రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సౌదీ నుంచి మస్తాన్ వారి కుటుంబ సభ్యులు ఖూన్‌కరాస్తి చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు. ఆదేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడు అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే రక్తదాతలకు ఉండాలని ఈ సందర్భంగా ఆయన మక్కాలో కోరుకున్నట్లు తెలిపారు. అందరూ రక్తదానం చేసి తమ ఆరోగ్యంతో పాటు ఇతరుల ప్రానాలను కాపాడాలని తెలిపారు.

# మోటార్లకు మీటర్లు బిగిస్తే బద్ధలవుతాయ్

– ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



మోటార్లకు మీటర్లు బిగిస్తే బద్ధలవుతాయని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సీపీ) రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి హెచ్చరించారు. ఆర్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో రాయలసీమ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగమూర్తితో కలిసి విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కకేంద్ర ప్రభుత్వ నిరంకుశ విద్యుత్తు సంస్కరణలలో భాగంగా రైతుల మోటార్లకు మీటర్లు బిగించాలన్న నిరంకుశ నిబంధనలకు దేశంలోని 8 రాష్ట్రాలు పూర్తిగా వ్యతిరేకిస్తే మన రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అంగీకారం తెలిపి వెయ్యి కోట్ల రుణం కోసం కక్కుర్తి పడి రైతు మెడలకు మీటర్ల రూపంలో ఉరితాడు బిగించాలని చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొత్తం 20లక్షల పంపుసెట్లు ఉంటే అందులో రాయలసీమ లోనే 15.16క్షల పంపుసెట్లు ఉన్నా యని, రైతుల వ్యవసాయాన్ని ధ్వంసం చేయాలన్న ఉద్దేశంతోనే జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నియమించినట్లు ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోకపోతే తీవ్ర పరిణామాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఇద్దరికి కాంగ్రెస్ జిల్లా పదవులు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



గత కొంత కాలంగా కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందిస్తున్న ఇద్దరు కార్యకర్తలకు జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినట్లు కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు తెలిపారు. ప్రసాద్‌గౌడ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెనుబాల ఓబులేసును జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి చేతుల మీదుగా వవారికి నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రసాద్‌గౌడ్, కార్యదర్శిగా పెను బాల ఓబులేసులు మాట్లాడుతూ కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో పార్టీ ఆదేశాను సారంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజా సమస్యల పట్ల పోరాడ తున్నా మన్నారు. మాకు పదవులకు సహకరించిన నేతలు చీకటి చార్లెస్, జిల్లా అధ్య క్షుడు నీలి శ్రీనివాస్‌రావు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, పీసీసీ అధ్య క్షులు డా.సాకే శైలజానాథ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుతో కలిసి పార్టీకి అంకిత భావంతో పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ బండి జకరయ్య, నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి పాల్గొన్నారు.

# కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదే..? : సిపిఎం

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



కడప నగరపాలక సంస్థలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం కోసం పేదల ఇళ్లను కూల్చివేతల మీద పెట్టిన శ్రద్ధ నగర అభివృద్ధి మీద ఎందుకు లేదని సీపీఎం కడప నగర కార్యదర్శి ఎ.రామ మోహన్ ప్రశ్నించారు. శుక్రవారం కడప నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆట్లాడారు. కడప నగరపాలక సంస్థలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచ డానికి పేదల ఇల్లు అడ్డుగా ఉన్నాయని ఇష్టానుసారంగా కూల్చివేసిన అధికారులు, వాటిని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. నగరంలో ప్రైవేటు గ్యాస్ ఏజెన్సీలు తవ్వకాలు అడ్డగోలుగా ఉన్నాయని వాటిని నియంత్రిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు గ్యాస్ ఏజెన్సీ జరుగుతున్న తవ్వకాలపై నగర కార్పొరేషన్‌కు ఎంత పనులు చెల్లించారో ప్రజానీకానికి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం కడప నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు మహబూబ్ తార పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

– కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి

కడప కార్పొరేషన్, కడప క్రైం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



కడప జ్యువెలర్స్ అసోసియేషన్ స్వర్ణకారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని వైవీ స్ట్రీట్, బీకేఎం స్ట్రీట్‌లలో అత్యాధునిక సీసీ కెమెరాలు కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం అభినందనీయమని కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు వ్యాపారం అధికంగా జరిగే వైవీ స్ట్రీట్‌లో సీసీ కెమెరాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. కెమెరాల వల్ల భద్రత ఉంటుందని తెలిపారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జరుగు రాజశేఖర్ రెడ్డి, సయ్యద్ సలావుద్దీన్, అధ్యక్షులు ఆకుల రాజమోహన్, కార్యదర్శి చాంద్‌బాషా, సంయుక్త కార్యదర్శి గోవింద నాగరాజు, ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, కోశాధికారి రాఘవ, నగేష్, బావాస్కాన్, సీఐ హసీం బంగారు దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల నియామక ప్రక్రియకు హైకోర్టు చెక్

– నిబంధనలకు మధ్యంతర ఉత్తర్వులు జారీ

కడప ఏడురోడ్లు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:

సీ శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడీల పదోన్నతుల నిమిత్తం గ్రేడ్-2 ఎక్స టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్ పోస్టులకు ఈనెల 12న నోటిఫికేషన్ ఇచ్చి ఈనెల 18న కర్నూలు కేంద్రంగా రాత పరీక్షలు నిర్వహించిన సంగతి పాఠకులకు విదితమే. ఈ నియామకాల్లో గందరగోళం జరిగిందని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన కోర్టు సూపర్‌వైజర్ల నియామక ప్రక్రియ నోటిఫికేషన్‌కు విరుద్ధంగా ఉందని నియామకపు ప్రక్రియను నిలుపుదల చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను అక్టోబరు 14వ తేదీకి వాయిదా వేసింది. నియామక ప్రక్రియ నిలుపుదల కావడంతో పరీక్ష బాగా రాసి ఎంపిక కానీ అభ్యర్థులు కోర్టు ఆదేశాలకు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా విషయా నికొస్తే జిల్లా నుంచి దాదాపు 1100 మంది ఈ పరీక్షలకు దరఖాస్తు చేసు కొని రాత పరీక్షలో పాల్గొనగా 122 మంది మెరిట్ లిస్టులో ఉండడం గమనార్హం. నిరాశపడిన అభ్యర్థుల్లో కోర్టు మధ్యంతర ఉత్తర్వులతో న్యాయం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధే నా రహదారి

33వ డివిజన్ కార్పొరేటర్ గౌస్ బాషా (చాక్లెట్)

కడప ఏడురోడ్లు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:



స్థానిక 33వ డివిజన్ అభివృద్ధి తన రహదారి అని కార్పొరేటర్ గౌస్‌బాషా (చాక్లెట్) అంటున్నారు. ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ డివిజన్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు అనేకం ఉండేవన్నారు. ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అపరిష్కృత ట్రంక్‌రోడ్డు, అమీన్‌పీర్ రోడ్డుల ఇంకు రోడ్డు నిర్మాణానికి నోచుకోక వర్షం పడినప్పుడల్లా జలమయమై చాలా ఇబ్బందికరంగా ఉండేదన్నారు. మట్టిపెద్దపులి వాటర్ ట్యాంక్ రోడ్డు కూడా సమస్యగా ఉండేదని మురుగు కాలువలు నిర్మాణాలు జరగక మురుగు నీరు రోడ్డుపై పారుతు ప్రజలకు చాలా ఇబ్బంది ఉండేదన్నారు. తాను కార్పొరేటర్‌గా ఎన్నికయ్యాక డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక శ్రద్ధతో ఈ నిర్మాణాలన్నీ జరిగేలా కృషి చేశానన్నారు. తన డివిజన్‌లో ప్రస్తుతం 540 మంది వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ అందుతోందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నానన్నారు. ఎంతో మంది పేద ప్రజలకు ప్రభుత్వ ఉచిత ఇంటి స్థలాలు అందించి ఇంటి నిర్మాణాలు సక్రమంగా చర్యలు చేపడుతున్నామన్నారు. తమ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తున్న డిప్యూటీ సీఎం, మేయర్లకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి



**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి పార్టీని 2024 ఎన్నికల్లో అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్ర వారం తన స్వగృహంలో రాయచోటిలో జరగనున్న సమావేశంలో గురించి కార్య కర్తలతో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం కృషి చేయాలన్నారు. బండ్ల రామాంజనేయులకు రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యుడిగా నియమించినం దుకు రమేష్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ కాలాడ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, సర్పంచ్ కేశవులు, రాజంపేట పార్లమెంటు ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అమావాస్య రెడ్డ య్య, సాయిప్రతాప్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుమ్మల గంగయ్య, మూగి వెంకట రమణ, అజంతుల్లా, వెంకట రామరాజు, మాజీ సర్పంచ్ రమణ, బోనాలు ధన ఆంజనేయ, సంజీవరాజు, వేముల మల్లికార్జున, మూగి శ్రీరాములు, వెంకట రామరాజు, సుబ్బరాయుడు, రాజారెడ్డి, మల్లికార్జునలు పాల్గొన్నారు.

## కరెంటు తీగ తగిలి యువకుడు మృతి



**కడప క్రైం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**

కడప నగరం అక్కాయపల్లిలోని శాంతినగర్‌లో కరెంటు తీగ తగిలి యువకుడు మృతి చెందినట్లు తాలూకా సీఐ ఉలసయ్య తెలిపారు. సీఐ వివరాల మేర కు కడప అక్కాయపల్లిలోని శాంతినగర్‌కు చెందిన కోటేశ్వరరావు(30) ఇంటి వరండాలో వర్షం నీరు ఉండడంతో మోటారుతో నీళ్లు తొలగిస్తుండగా ప్రమాదవ శాత్తు కరెంటు వైర్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి నట్లు తెలిపారు.

## వ్యక్తి అరెస్ట్: రెండు మోటారు బైక్‌లు స్వాధీనం



**కడప క్రైం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**

కడప నగరంలో పలు చోట్ల జరిగిన దొంగతనాలకు సంబంధించి శుక్రవారం తనిఖీలు నిర్వహించినట్లు కడప వన్‌టౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆయన వివరాల మేరకు ఎస్సై సిద్ధయ్య, ఐడీ పార్టీ సిబ్బందితో పాత రాయల్ సినిమా థియేటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ప్రకాశం జిల్లా ఖంభం మార్కాపురం చెందిన దూదేకుల ఖలీల్ అనే వ్యక్తి పారిపోతుండగా అతన్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రెండు మోటారు బైక్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు.

## అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందిస్తా



నాయకులను కలిసిన దృశ్యం

**గోపవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త;**

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవ లందిస్తామని బద్వేలు నియోజక వర్గ చిరంజీవి యు వత అధ్యక్షుడు కోటపాటి వెంకటేశ్ అన్నారు. అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడును గౌరవ పూర్వకంగా అనంతపురంలో కలిశారు. వెంకటేశ్ మాట్లాడుతూ తనకు ఈ అవకా శాన్ని ఇచ్చినందుకు దన్యవాదాలను తెలిపారు. అదే విదంగా నియోజక వర్గానికి చెందిన పలు గ్రామాలలో పర్యటించి అక్కడి సమస్య లను గుర్తించామన్నారు.జన సేన రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర తాతంశెట్టి, రంజిత్ కుమార్‌లను కూడా గౌరవ పూర్వకంగా కలిశామన్నారు.

## వైభవంగా 5వ రోజు దశరా ఉత్సవాలు



**గోపవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త;**

వైభవంగా 5వ రోజు దశరా ఉత్సవాలను గురు వారం నిర్వహించారు. ప్రధానంగా మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రదాన రహదారిలో వెలసిన మహిమా న్విత శ్రీ సిద్దమ్మతల్లి పేరంటాళ్ళ ఆలయంలో భక్తి శ్రద్ద లతో ఈ ఉత్సవాలను నిర్వహించారు.ఆలయ నిర్మాణ దాత సిద్దయ్య, ఆయన సతీమణి రాధాసుదల ఆద్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది,అమ్మవారి అలంకరణను భక్తులు తిలకించి తరిస్తు న్నారు.దశరా ఉత్సవాల చివరి రోజున పలు రకాలైన భక్తి కార్యక్రమాలను నిర్వ హిస్తామని సిద్దయ్య తెలిపారు. పరిసర గ్రామాల భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాతృలు కాగలరన్నారు.

## వ్యవసాయాభివృద్దే ఘనన ప్రధాన లక్ష్యం

### తాహసీల్దారు జీవన్ కుమార్



**గోపవరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త ;**

వ్యవసాయాభివృద్దే వ్యవసాయ ఘనన ప్రధాన లక్ష్యం అని తాహశీల్దారు జీవన్ కు మార్ అన్నారు. స్దానిక తాహసీల్దారు కార్యా లయంలో శుక్రవారం 11వ వ్యవసాయ ఘనన అంశంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి రైతూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఆయా గ్రామ విఆర్‌ఓ ద్వారా కా ర్యక్రమం జరుగుతుందన్నారు. రైతులతో పాటు మహిళా రైతుల సంఖ్యను కూడా గుర్తిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి సహాయ సహాకారాన్ని అందించేందుకు ఈ వ్యవసాయ ఘనన ఎంతో తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ మధు సూదన్ పలు అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఆర్ఐ అమర్ నాద్‌రెడ్డి, ఆయా గ్రామ విఆర్‌ఓలు సిబ్బంది పాల్గొన్నారు.

## రమణా రెడ్డికి నివాళులర్పించిన సాహితీవేత్త హనుమంతరావు



**బద్వేలు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు దివంగత నేత డా॥ యం.వి.రమణా రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు నివాళులర్పించారు. రమణారెడ్డి పత్రికా సంపాదకులుగా, రాజకీయవేత్తగా, రాయల సీమ విమోచన సమితి వ్యవస్థాపకునిగా ఎంతో ప్రజా సేవ చేశారన్నారు. రమణా రెడ్డి సేవలు అభినందనీయం అని, వారి సేవలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వినతి

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



ఏ పి విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ ఇతర డిమాండ్స్ ను ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి కార్మికులకు న్యాయము జరిగేలా చూడా లని రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డికి శుక్రవారం ఏపీ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికుల సమస్యలను వివరించేందుకు ముఖ్యమంత్రితో కలవడానికి సమయము ఇప్పించా లని కోరారు. జగన్ ప్రజా సంకల్ప యాత్రలో విద్యుత్ కార్మికుల డిమాండ్స్ జగన్ దృష్టికి తీసుకెళ్లగా వారికీ ఇచ్చిన హామీని ఆయనకు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన సజ్జల తప్పకుండ మీ డిమాండ్స్‌ను ముఖ్య మంత్రి జగన్ దృష్టికి తీసుకు వెళ్తానని న్యాయము పరిస్కారము కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎలెక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. చంద్ర శేఖర్ యూనియన్ ఆర్టీపీపీ బ్రాంచ్ అధ్యక్ష, కార్య దర్శులు వి.గంగయ్య డి.పుల్లారెడ్డి నాయకులు పి వెంకట రమణ, రాజు ఉన్నారు.

## సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**బద్వేలు రూరల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

దసర శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం మండల పరిధిలోని చింతలచెరువు పంచాయతీ బయనపల్లె గ్రామంలో లక్ష్మీదేవి అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త యెర్రు మల్లికార్జున రెడ్డి, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఇటీవల నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలో దసరా శరన్నరాత్ర ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరీ దేవి, రెండవ రోజు గాయత్రీ దేవి, మూడవ రోజు అన్నపూర్ణాదేవి, నాలుగవ రోజు లలితా సుందరి దేవి, ఐదవ రోజు సరస్వతీ దేవి అలంకారాలతో అమ్మవారికి విశేష పూజలు వైభవంగా నిర్వహించడం జరిగిందని, భక్తులతో గణపతి పూజ, కుంకుమార్చనతో పాటు అమ్మవారికి పలు రకాల విశేష పూజలు అమ్మవారి సన్నిధిలో దసరా మహోత్సవాల సందర్భంగా నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం దసరా ఉత్సవాలను 9 రోజుల పాటు వైభవోపేతంగా అమ్మవారికి పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో శుక్రవారం వాకా బ్రదర్స్ దంపతులు, సిరిపిరెడ్డి రమణారెడ్డి, రమాదేవి కుటుంబ సభ్యులు, ఆదూరి నాగిరెడ్డి కుటుంబ సభ్యులు, నాగిరెడ్డి సుబ్బారెడ్డి దంపతులు, నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు మరియు గాజులపల్లి జయసుబ్బారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు అన్నదాన వెంకట నాగ ప్రసాద్, అమ్మవారికి ప్రతి రోజూ అలంకారం నిర్వహిస్తున్న సుధ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## ఆంధ్రాను గంజాయికి అడ్డాగా మార్చడం దారుణం

### టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వేణుగోపాల్



**నందలూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌ను గంజాయికి అడ్డాగా మార్చా రని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం నందలూరులో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యం ఎగుమతి చేస్తూ అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ నేడు జగన్‌రెడ్డి పాలనలో దేశం మొత్తానికి గంజాయి సరఫరా చేస్తూ గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి అక్రమ రవాణాలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్థానంలో ఉందని, ఎపిలో దొరికినంత గంజాయి దేశంలో ఏ రాష్ట్రంలో దొరకలేదని, నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో 2021లోనే నివేదిక వెల్లడించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు నబీరసూల్, నాయకులు హంటర్ హరీష్, అశోక్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశాన్ని విజయవంతం చేయండి



**రాయచోటి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

రాయచోటి పట్టణం సుండుపల్లి రోడ్డుఒ ఉండే నారాయణ ఫంక్షన్ హాల్ లో శనివారం క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు సమావేశానికి తరలిరావాలని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్‌బాబులు కోరా రు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, ఆరు మండలాల్లో ఉండే తెలుగుదేశం పార్టీ మండల,గ్రామ స్థాయి నాయకులు, టిడిపి కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు



**రాయచోటి టౌన్, సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయ, ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి.రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శంకరయ్య, స్వాముల వేద మంత్రోచ్చారణల మధ్య భద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు, కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాహుకాల పూజల విశిష్టత గురించి భక్తులకు తెలియజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారని తెలియజేశారు.

## ఆడిటర్ తౌహిద్ ఖాన్‌కు కలామ్ సేవా కీర్తి ఎక్సలెన్స్ అవార్డు

### అవార్డును అందజేసిన యువతేజం ట్రస్టు




**కడప, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**

కడప నగరానికి చెందిన యువ ఆడి టర్ తౌహిద్ ఖాన్ సొంతంగా అబ్దుల్ కలామ్ సేవా సమితి అనే సేవా సంస్థను స్థాపించి గత 5 సంవత్సరాలుగా అబ్దుల్ కలామ్ గారి పేరున ఎన్నో సేవా కార్యక్ర మాలు చేస్తున్నారు. అనేక సేవా కార్యక్రమాలకు గాను తిరుపతి నగరానికి చెందిన యువతేజం ట్రస్ట్ వారు తమ సంస్థ 5 వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రం గాల్లో విశేష కృషి చేస్తున్న వ్యక్తులకు బుధవారం తిరుపతి నగరంలోని కళ్యాణ్ రెసి డెన్సీ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పై సుమతి తౌహిద్ ఖాన్ చేస్తున్న సేవలను చూసి అభినందించారు. నేటి యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఆడిటర్ తౌహిద్ ఖాన్ మాట్లాడు తూ కలామ్ సేవా కీర్తి అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని, అబ్దుల్ కలామ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని, ఒక సేవా సంస్థ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కడప జిల్లా నుంచి కేవలం నన్ను ఒక్కరిని ఎంపిక చేయ డం చాలా గర్వాంగా ఉందని తెలిపారు. ఈ అవార్డ్ ను ఎంపిక చేసిన యువతేజం ట్రస్ట్ అధ్యక్షులు డా కరీముల్లాకి ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి దసరా పూజలు

**రాయచోటి అర్బన్, సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**

దసరా ఉత్సవాల సందర్భంగా రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్‌లో కొలువైన కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్యులు ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికి వారి చేత పూజలు గావింపచేశారు. వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకాంత్‌రెడ్డిని ఆర్య వైశ్యులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని ఆకాంక్షించారు.



ప్రొద్దుటూరులో రతనాల వెంకటేశ్వరి ఆలయంలో పార్వతీదేవి అలంకారంలో



ప్రొద్దుటూరులో శివాలయంలో పార్వతీదేవి అలంకారంలో అమ్మవారు



మైదుకూరులో పార్వతీదేవి అలంకారంలో వాసవీమాత

## కోదండరామ స్వామి ఆలయంలో శ్రీ నరసింహావతారం అలంకారం



శ్రీ నరసింహావతారం అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు. ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉభయదాతలు.

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్య క్షులు పేర్ల జనార్ధన్‌రావు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, నూకల రెడ్డెయ్య, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యం, సెక్రటరి గుబ్బా వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి బచ్చు నాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయి కుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. దసరా ఉత్సవాలలో భాగంగా వేద పండితులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వా మివారికి వివిధ రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ నరసింహ స్వామి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలకు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల విశేష పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సగళ నాగరాజ, యలకంటి సుబ్బరాయుడు, పబ్బతి చక్రపాణి, బ్రహ్మ దండు వెంకటసుబ్బయ్య, చాటకొండు సుబ్బారావు, తోటంశెట్టి సతీష్, గొంట్లా శ్రీనివాసులు, మాకం వెంకట మధుబాబు, వల్లంకొండు సత్యనారాయణ, మదళ్ళ పల్లె సత్యం, జూటూరు సురేష్ బాబుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో వైభవంగా తోటోత్సవం

### విశేష సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు
### ప్రత్యేక ఉభయదాతలుగా పత్తి రాజాగారి కృష్ణమూర్తి



ధాన్యలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన మహాలక్ష్మీదేవి అమ్మవారు. స్వామివారిని దర్శించుకున్న ఉభయదాతలు మరియు భక్తులు.

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

దసర శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లో వెలసిన మహాలక్ష్మీ దేవి అమ్మవారి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మహాలక్ష్మీదేవి అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ధాన్యలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి తోటోత్సవ కార్యక్రమాన్ని వివిధ రకాల ఆకులు, ప్రతిమలతో భక్తులందరినీ ఆకట్టుకునే విధంగా వైభవంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి ఆదినారాయణ గుప్తా (రమేష్), ట్రెజరర్ చీదెళ్ళ వెంకటసుబ్బయ్యతో పాటు మహాలక్ష్మీదేవి దేవాలయం మహిళా మండలి అధ్యక్షురాలు పత్తి రమాదేవి, సెక్రటరి కొలిశెట్టి రుక్మిణి, ట్రెజరర్ బచ్చు అనురాధతో పాటు పలువురు కమిటీ సభ్యులు, సబ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. దసరా మహోత్సవాలలో ఉభయదాతలుగా శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్ట్నర్ పత్తి రాజాగారి కృష్ణమూర్తి, సతీమణి కళావతి, కుమారుడు వెంకట మనోజ్ కుమార్, కుమార్తె అలేఖ్య కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొలపర్తి హేమంత్ కుమార్, మాలేపాటి సురేష్, కోటా మధుసూదన్, కొలిశెట్టి మధుసూదన్‌రావు, కోటా చెంచు శ్రీధర్, ఉరిమి సురేంద్ర, జూటూరు వెంకట సుమన్, సుంకు నాగేంద్ర కుమార్, బచ్చు వెంకట లోకేష్ కుమార్, రాచపూడి ప్రవీణ్ కుమార్, తులసి వెంకటేశ్వర్లు, వెంకట సుమంత్, తుమ్మలపెంట చాణక్య మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో గ్రామీణ రహదారులకు మహర్దశ



**చిన్నమండెం, సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**

సిఎం జగన్ పాలనలో గ్రామీణ రహ దారులకు మహర్దశ కలుగుతోందని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్య క్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలంలోని 85 లక్షల నిధులతో నిర్మాణాలు పూర్తయిన రెడ్డి వారిపల్లె సిమెంట్ రోడ్డు ప్రారంభంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వ హించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లా డుతూ చిన్నమండెం మండలంలోని రూ.10.90 కోట్ల ఏఐఐబి నిధులతో 11 రహదారులు మంజూరు కాగా, ఇందులో 9 పూర్తయ్యాయన్నారు. ఇవి కాక చిన్నమండెం మండలంలో నూత నంగా రహదారుల నిర్మాణంలో భాగంగా బోనమల నగరి పాలెంకు రూ.1.16 కోట్లు, వండాడి గాండ్లపల్లెకు రూ. 98 లక్షలు, చిన్నర్సుపల్లె మఠం వరకు రూ.73 లక్షలు, పాత వట్టంవాండ్లపల్లెకు 1.29 కోట్లు, కుమ్మపల్లె రామనాథ పురంకు రూ.66 లక్షలు, గాలివీడు రోడ్ ముల్లవారిపల్లెకు రూ.66 లక్షలు, కూతల వాండ్లపల్లెకు రూ.66 లక్షలు, దేవగుడిపల్లెకు 66 లక్షల నిధులతో నూతన రహదారులు మంజూరై, టెండర్ ప్రక్రియా ఉన్నాయన్నారు. జడ్పీ మాజీ వైస్‌ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ బిటి రోడ్ ్స రెన్యువల్ ్స లో భాగంగా రెడ్డివారిపల్లెకు రూ.15 లక్షలు, సద్దలగుట్టపల్లెకు 16 లక్షలు, చిన్నర్సుపల్లెకు రూ.33 లక్షల నిధులతో బిటి రోడ్ల రెన్యువల్ ్సను త్వరలో చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి, ఎంపిటిసి రెడ్డెప్ప, డిఈ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లలితాదేవి అలంకారంలో అమ్మవారు



**బద్వేలు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్ర వారం అనఘాదేవి సమేత దత్తాత్రేయ మందిరంలో లలితాదేవి అలంకారంలో అమ్మవారు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఉభయదా తలు శ్రీనాథరెడ్డి, మోహన్ భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, రామక్రిష్ణా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## జై వాసమాంబ అంటూ అమ్మవారిశాలకు పోటెత్తిన భక్తులు

### దుర్గాదేవి అలంకారంతో దర్శనమిచ్చిన వాసవీ మాత



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

దసరా శరన్నరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్లు దర్శి వెంకటేశ్వర్లు, మునగా చలమయ్య, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మ డిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం కన్యకా పరమేశ్వరీ అమ్మ వారికి పంచామృతాభిషేకం, సప్తశతీ పారాయణం, దేవీ భాగవతం, రుద్రాభి షేకం, నవగ్రహ జపంతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు పగలు ఉభయదాతలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీ దుర్గాదేవి అలంకారంలో వాసవీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా కొప్పరపు శ్రీనివాసులు, సతీమణి సుకన్య, కొప్పరపు వెంకట రమణ, సతీమణి సుజాత, యాదాళ్ళ మల్లిఖార్జునరావు, సతీమణి శ్వేత కుటుంబ సభ్యులకు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేక బ్యాండు మేళ తాళాలతో అమ్మవారిశాలకు ఆహ్వానం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వారికి అమ్మవారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దసరా మహోత్సవాలలో భాగంగా వేకువజాము నుండే పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని వారి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసు పుల రవి శంకర్, జొన్నలగడ్డ సుధాకర్, చాటకొండు వెంకటసుబ్బయ్య, కొలిశెట్టి సుబ్బారావుతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు గుబ్బా వెంకటసు బ్బయ్య, ఓలేటి సురేంద్ర, పైడిమర్రి సురేష్ బాబు, సొల్లేటి సుబ్బరాజా, తిరువీధి మురళీకృష్ణ, మదళ్ళపల్లె రాజేష్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాన లక్ష్మీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



సంతాన లక్ష్మీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు. జూటూరు నాగరాజా కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు.

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం స్వామివారికి వేద పండితులు ఒరుగంటి సీతారామశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రసాద్ (అప్పి) స్వామివారికి పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి సంతాన లక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ప్రత్యేక ఉభయదాతలు టొబాకో మర్చంట్ జూటూరు నాగరాజ, సతీమణి శైలజా రాణి, కుమారుడు వంశీకృష్ణ, సతీమణి సుబదీక్ష కు టుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసా దాలు అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసి డెంట్లు తిరువీధి లక్ష్మణ్‌రావు, ఓబులశెట్టి సుబ్బరాయుడు, సెక్రటరి ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, ట్రెజరర్ దేవతి పెద్ద మల్లిఖార్జున, జాయింట్ సెక్రటరీలు ఆంజనేయులు, సుధాకర్‌తో పాటు, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, సెక్రటరి గూడూరు తరుణ్, గౌరవ అధ్యక్షులు, ఫౌండర్ పత్తి సాయి పవన్, అడ్వైజర్ మిట్టా సాయి కుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఒరుగంటి సాహస మిత్రతో పాటు పలువురు యువజన సంఘం నాయకులు, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లక్ష్మీదేవి, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి నాగమణి, సెక్రటరి తిరువీధి స్వప్న, స్పీకర్ దేవతి లలిత, జాయింట్ సెక్రటరి వడ్లపూటి విజయలక్ష్మీ, పత్తి లత, సూరే రేష్మా దేవి, మదళ్ళపల్లె శిరీష, పత్తి కళావతి, నేతి లక్ష్మీదేవి, జూటూరు కామాక్షితో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మదళ్ళపల్లె వాసు, ఇమ్మడిశెట్టి నరసింహారావు, యల్లనూరు వెంకట రమణ, సగళా సుబ్బరాయుడు, పేరూరు వెంకట నాగపణీంద్ర, చిన్ని శివ శ్రీనివాసులు, ఓలేటి వెంకట రమణ, చిన్ని శ్రీనివాసులుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో మ్యాగజైన్‌లు పొందగలరు

**బద్వేలు రూరల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల నందు మ్యాగరేజ్ పుస్తకాలను పొందగలరని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాగజైన్ పుస్తకాలతో వ్యవసాయానికి సంబంధించిన మెళకువలతో పాటు రైతులకు ఉపయోగపడే పలు అంశాలు ఉం టాయని పేర్కొన్నారు. శుక్రవారం పలు చోట్ల మ్యాగజైన్ పుస్తకాలపై అవగాహన నిర్వహించడం జరిగింది.

# చిన్నిల్లుగారిపల్లెకు చేరుకున్న జవహర్‌రెడ్డి మృతదేహం..!

### - మృతదేహం వద్ద కన్నీటి పర్యంతం..! - భారీగా తరలివచ్చిన వివిధ రాజకీయపార్టీల నేతలు

**రాజంపేట సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**

న్యూఢిల్లీలో అనారోగ్యంతో గురువారం సాయంత్రం మరణించిన రాజంపేట మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మెన్ పోలి వెంకట సుబ్బారెడ్డి కుమారుడు పోలి జవ హర్‌రెడ్డి (22) మృతదేహం స్వగ్రామమైన మండలంలోని పోలి చిన్నిల్లుగారిపల్లెకు శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో చేరుకుంది. జవహర్‌రెడ్డి మృత దేహాన్ని చూసిన వెంటనే కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భారీగా తరలివచ్చిన పోలి వెంకట సుబ్బారెడ్డి సన్నిహి తులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు. జవహర్‌రెడ్డి అనారోగ్యానికి గురి కావడం తో న్యూఢిల్లీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా పల్స్ రేటు పడిపోయి మర ణించిన విషయం తెలిసిందే. జవహర్‌రెడ్డి మృతదేహం వద్ద రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి దంపతులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం నాకు కొరివి పెట్టాల్సిన కుమారుడికి నేను కొరివి పెట్టా ల్సి వస్తుందని కన్నీటి పర్యంతమైన పోలి వెంకట సుబ్బారెడ్డిని శాసనసభ్యులు సముదాయించి సంతాపం తెలియజేశారు. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవ ర్గాలకు చెందిన వైఎస్ఆర్‌సిపి నేతలు భారీగా తరలివచ్చి సంతాపం తెలియజేశారు. జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, కోడూరు ఎమ్మెలే కొరముట్ల, ఆకేపాటి అనిల్‌కుమా ర్‌రెడ్డితో పాటు రైల్వేకోడూరుకు చెందిన అధికార పార్టీ నేతలు ముద్దా బాబుల్‌రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, కె.అజయ్‌రెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, చెవ్వు శ్రీనివాసులురెడ్డి, రాజంపేట నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ నేతలు, వివిధ సంఘాల నేత లు కూడా భారీగా తరలివచ్చి సంతా పం తెలియజేశారు. జవహర్‌రెడ్డి మృతదేహానికి శనివారం చిన్నిల్లుగారిపల్లెలో అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా జవహర్‌రెడ్డి ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీకి చెందిన ఇందూ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి హర్యానాలోని జిందాల్ లా కళాశాలలో లా చదు వుతూ, సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నారు. ఈ తరుణంలో జవహర్‌రెడ్డి అనారో గ్యానికి గురై మరణించడంతో చిన్నిల్లుగారిపల్లెలో విషాధఛాయలు అలుముకు న్నాయి. మండలంలోని పోలి, అప్పారాజుపేట, సీతారాంపురం గ్రామ పంచాయి తీల నుండి భారీగా వివిధ



పోలి జవహర్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి దంపతులు